Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం, ఆగస్టు 24, 2026 | సంపుటి - 20 | సంచిక 325 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


### ఆటో కార్మికులు సంక్షేమ పథకాలతో
## లాభం పొందేలా చూస్తాం
### సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం : మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ : ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆటో కార్మికులు సమ్మెను వెనక్కి తీసుకోవాలని, ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డిజిల్, పెట్రోల్ ఆటోల రెట్రోఫిట్ కు కొత్త పథకం తెస్తామని హామీ ఇచ్చారు. 2015 తర్వాత ఆటో ఛార్జీలు పెంచలేదని 2లో

# అంతరిక్ష రంగంలో భారత్
# దూసుకుపోతున్నది
## స్పేస్ స్టార్టప్‌ల సీఈవోలతో ప్రధాని మోదీ



**జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా దూసుకుపోతోందని, పెట్టుబడిదారులకు ఒక 'ఆయస్కాంతం' లా మారిందని ఆయన అభివర్ణించారు. స్పేస్ సెక్టార్‌లోని స్టార్టప్‌ల సీఈవోల (ఫ్లుఖీబజూం జజుూం) తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జెన్-జీ యువత సరికొత్త టెక్నాలజీని నిర్మిస్తోందని ప్రశంసించారు. అదేవిధంగా తన ప్రసంగాలతో కూడిన ఒక వీడియోను ఆయన పంచుకున్నారు.**

న్యూఢిల్లీ :

"అయోధ్యలో నేను చెప్పినట్లుగా ఇది ఒక కొత్త మార్పునకు నాంది. ఈ కొత్త శకంలో, ప్రపంచ క్రమంలో భారత్ తన అంతరిక్ష ఉనికిని స్థిరంగా విస్తరిస్తోంది. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలన్న మన సంకల్పంలో అంతరిక్ష రంగం కీలక పాత్ర పోషిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు. దేశ యువతను కొనియాడుతూ.. ఈ రోజు మన జెన్-జీ ఇంజినీర్లు, డిజైనర్లు, కోడర్లు, శాస్త్ర వేత్తలు కొత్త సాంకేతికతలను ఆవిష్కరిస్తున్నారని అన్నారు. ప్రొపల్షన్ సిస్టమ్స్ నుంచి శాటిలైట్ ప్లాట్‌ఫారమ్‌ల వరకు మన యువత గతంలో ఊహించని రంగాలలో పనిచేస్తోంది" అని అన్నారు. ఇస్రో విజయాలు ఎంతోమంది పిల్లలకు శాస్త్రవేత్తలు కావాలనే స్ఫూర్తిని ఇస్తున్నాయని చెప్పారు. 2023లో ఇదే రోజున చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది "వికసిత భారత్ దిశగా : ఆవిష్కరణ, సహకారం

తరువాయి 2లో



## నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం..
### అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం: మహేశ్ కుమార్ గౌడ్

నిజామాబాద్, ఆగస్టు 23: జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే తపనతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాకు ఇంజినీరింగ్, వ్యవసాయ కళాశాల తీసుకొచ్చామని, ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. లింబాద్రి గుట్టపై గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు నిజామాబాద్ జిల్లాకే మంజూరు చేశామని చెప్పారు. హైదరాబాద్ తరహాలో నిజామాబాద్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మాస్టర్ ప్లాన్ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించామని తెలిపారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. సహకార సంఘాల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు కల్పిస్తున్నామని చెప్పారు. 2లో



### రేవంత్ అమెరికా పర్యటనకు
## అనుమతి నిరాకరణ..
### ఐఓసీ యూఎస్ విభాగం తీవ్ర అసంతృప్తి

న్యూయార్క్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం రాజకీయ అనుమతి నిరాకరించడంపై అమెరికాలోని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసీ) తెలంగాణ విభాగం శనివారం ఒక ప్రకటనలో తీవ్ర అసంతృప్తి, ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం లండన్‌లో ఉన్న రేవంత్ రెడ్డి ఆగస్టు 23న బ్రిటన్ పర్యటనను ముగించుకుని అమెరికా వెళ్లాల్సి ఉంది. అయితే ప్రతిపాదిత కార్యక్రమం.. వారు నిర్వహిస్తున్న పదవికి, పర్యటన ఉద్దేశానికి తగిన విధంగా ఉండాలని, ఈ ప్రత్యేక సందర్భంలో అమెరికా విషయంలో అలా లేదని, అందువల్లే అనుమతి ఇవ్వలేదని ఎంఈఏ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ న్యూఢిల్లీలో తెలిపారు. అయితే బ్రిటన్ పర్యటనకు అనుమతిచ్చామని చెప్పారు. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణపై రేవంత్ రెడ్డి 2లో



### కొండా సురేఖపై కుట్ర చేయాల్సిన అవసరం లేదు

హైదరాబాద్ :

కొండా సురేఖ అంశంపై తెలంగాణ మంత్రులు వరుసగా స్పందిస్తు న్నారు. ఆమె వివరణను.. నిన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తప్పుబట్టారు. తాజాగా ఈ విషయంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. కొండా సురేఖపైన కుట్ర చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరు తప్పు చేసినా చర్యలు తీసుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. పార్టీకి తాను ఇబ్బంది కలిగించినా చర్యలు తీసుకోవాల్సిందేనని వ్యాఖ్యానించారు. ఎస్సీ అయినా, బీసీ అయినా చర్యలు తీసుకోవాల్సిందేనని తెలిపారు. ఆమె మాటలు పార్టీకి డ్యామేజ్ అయ్యాయి..

తరువాయి 2లో

### రాహుల్‌గాంధీకి దమ్ముంటే తెలంగాణలో
## 'ఛత్రోంకీ గూంజ్' పెట్టాలి
### రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్.రామచందర్ రావు



న్యూఢిల్లీ, ఆగస్టు 23: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి దమ్ముంటే తెలంగాణలో ఛత్రోంకీ గూంజ్ పెట్టాలని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రామచందర్ రావు సవాల్ విసిరారు. తెలంగాణకు రావాలని రాహుల్ గాంధీని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు రాహుల్ గాంధీని ఒక్క విద్యార్థి కూడా రానివ్వడని అన్నారు. తెలంగాణలో అడుగుపెడితే రాహుల్ గాంధీని విద్యార్థులే అడ్డుకుంటారని తెలిపారు. గతంలో హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీ.. విద్యార్థులకు ఇచ్చిన హామీలు మరిచిపోయారని ఆయన పేర్కొన్నారు. ఆదివారం న్యూఢిల్లీలో ఎన్ రాంచందర్ రావు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యార్థుల సమస్యలపై బీజేపీ కార్యాలయం ముందు రెండు రోజులు నిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.12 వేల కోట్లు ఉన్నాయని చెప్పారు. సిబ్బందికి విద్యా సంస్థలు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమ నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదన్నారు. పోలీసుల అనుమతి లేకున్నా.. పార్టీ కార్యాలయంలోనే తమ దీక్ష చేపడతామని ప్రకటించారు.

తరువాయి 2లో

## ఏపీ మద్యం రవాణా స్కామ్
### మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్..



ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఇదే కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను ఇప్పటికే ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కారుమూరి సునీల్ కూడా ఉన్నారు. నిందితులందరూ వైసీపీ హయాంలో ఏపీ లిక్కర్ రవాణాలో అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. కాంట్రాక్టుల ద్వారా రూ.28 కోట్ల వరకు ముడుపులు తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. కుంభకోణం ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.195.33 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు తేల్చారు. సిగ్మా, సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలకు మద్యం రవాణాలో అక్రమాలు జరిగినట్లు.. 2లో

## ఏపీ ఆయుష్‌కు భారీ ఊతం



### రూ.185.75 కోట్ల వార్షిక ప్రణాళికకు కేంద్రం ఆమోదం

అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో ఆయుష్ వైద్య రంగానికి భారీ ప్రోత్సాహం లభించింది. మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ఆయుష్ విభాగానికి రూ.185.75 కోట్లతో వార్షిక ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఏపీ ఆయుష్ చరిత్రలోనే తొలిసారిగా 2024-25 నుంచి 2026-27 వరకు కలిపి మొత్తం రూ.434 కోట్ల కేటాయింపులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో 2014-15 నుంచి 2023-24 వరకూ పదేళ్లలో ఆయుష్‌కు రూ.120.17 కోట్లు మాత్రమే కేటాయించగా.. తాజాగా మూడేళ్ల కాలానికే భారీగా నిధులు మంజూరు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవలను మరింత విస్తరించడం, ప్రజలకు మెరుగైన ప్రత్యామ్నాయ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిధులను వినియోగించనున్నారు. తాజా కేటాయింపుల్లో భాగంగా ఐటీడీఏ ప్రాంతాల్లో 19 మొబైల్ మెడికల్ యూనిట్ల ఏర్పాటు, ఆయుష్ డిస్పెన్సరీల ఆధునికీకరణ,

తరువాయి 2లో

## ఆటో కార్మికులు సంక్షేమ పథకాలతో లాభం పొందేలా చూస్తాం

ఖర్చులు పరిగణనలోకి తీసుకుని ఆటో ఛార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ వేస్తామని చెప్పారు. ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా అధికారులను భాగస్వామ్యం చేస్తామని, అన్ని అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కెబినెట్ లో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులకు పొన్నం సూచించారు. ాశ్రీంశీ =ముం - బంగ్లాపై ఆసీస్ భారీ విజయం.. అవసరమైన విధివిధానాలు రూపొందించి బోర్డు ఏర్పాటు చేస్తామని, పాత ఆటో స్క్రాప్ చేసి ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలుకు ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. దశల వారీగా ఎలక్ట్రిక్ ఆటోలు ప్రోత్సహించడమే తమ లక్ష్యమని, గ్రామాల్లోని ఆటో కార్మికుల సమస్యలు పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. ఆటో కార్మికులు సంక్షేమ పథకాలతో లాభం పొందేలా చూస్తామని, ఆర్టిసి సమస్యల మాదిరిగానే ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. సమ్మె ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధమని సవాల్ విసిరారు. సమ్మెకు వెళ్లకుండా.. సమస్యల పరిష్కారానికి సహకరించాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

## లిక్కర్ రవాణా కేసు.. ఎపి మాజీ మంత్రి కారుమూరి అరెస్టు

హైదరాబాద్: వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి వైసిపి నేత కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్ అయ్యారు. ఇడి అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, నగదు లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్టు అయ్యారు. అరెస్టు అయిన వారిలో కారుమూరి నాగేశ్వర రావు కుమారుడు సునీల్ కుమార్, ఎపి బేవరేజెస్ మాజీ ఎంపి వాసుదేవ రెడ్డి, రాజ్‌కెసి రెడ్డి ఉన్నారు. లిక్కర్ రవాణా టెండర్లలో సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌ను ఫ్రంట్ కంపెనీగా ఉపయోగించినట్లు ఇడి అనుమానిస్తోంది. ఈ కేసులో హవాలా లావాదేవీలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది.

## కొండా సురేఖపై కుట్ర చేయాల్సిన అవసరం లేదు

పార్టీకి ఎవరూ ఎక్కువ కాదని.. ఎవరూ తక్కువ కాదని మంత్రి శ్రీహరి చెప్పుకొచ్చారు. కొండ సురేఖ కూతరు మాట్లాడిన మాటలు పార్టీకి డ్యామేజ్ అయ్యాయని అన్నారు. ముందు పార్టీ తర్వాతే అందరూ అని తేల్చిచెప్పారు. పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందని తెలిపారు. పార్టీ లేకపోతే ఎవరూ ఉండరని అన్నారు. కాంగ్రెస్‌లో ాఞజజ,ాజజ ఉందని.. ఈ పార్టీ వెనుక ఎవరూ ఉండరని చెప్పారు. కాంగ్రెస్‌లో జరిగే ఇంటర్నల్ ఇష్యూస్ ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతున్నాయని అన్నారు. బీసీలపైనే కుట్ర జరుగుతుందనేది అబద్ధం.. ఇన్ని పథకాలు ఇచ్చిన కాంగ్రెస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వం, పార్టీ గురించి విమర్శించే అవకాశం ఇవ్వకుండా చూసుకొనే బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. చిన్నా రెడ్డికి కూడా కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీస్ ఇచ్చిందని ప్రస్తావించారు. బీసీలపైనే కుట్ర జరుగుతుందనేది అబద్ధమని అన్నారు. కొండా సురేఖపైన తమ పార్టీ ఓ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిస్తేనే కాంగ్రెస్ పార్టీ అని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితువు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నైయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# అంతరిక్ష రంగంలో భారత్ దూసుకుపోతున్నది

ప్రపంచ అంతరిక్ష నాయకత్వం" అనే థీమ్‌తో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ మాట్లాడుతూ.. దేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆవిష్కరణలు, భాగస్వామ్యాలు ఎంతో అవసరమని పిలుపునిచ్చారు.

## రాహుల్ గాంధీకి దమ్ముంటే తెలంగాణలో 'ఛత్రోంకీ గూంజ్' పెట్టాలి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రూ.4 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని చెప్పారు. హైకోర్టు జోక్యం చేసుకుంటే తప్ప ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఈ అంశంలో ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. తెలంగాణలో ప్రభుత్వాన్ని హైకోర్టు నడిపిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి మారుపేరని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబం.. రాష్ట్రాన్ని దోచుకుందనే అభియోగం ఉండేదని.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సోదరుల మీద అలాంటి ఆరోపణలు వస్తున్నాయన్నారు. గతంలో మంత్రి కొండా సురేఖ ఓఎస్‌డీ ఓ కంపెనీ వ్యక్తిపై తుపాకీ గురి పెట్టి బెదిరించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు వసూలు చేస్తుందని తెలంగాణ బీజేపీ చీఫ్ విమర్శించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలు బీజేపీ చేయదు: టీ బీజేపీ చీఫ్ 22-ఏ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో అంతర్గత అసమ్మతి పెరిగిందని అభిప్రాయపడ్డారు. ఏ ప్రభుత్వం అయినా ఐదేళ్లు పూర్తి చేయాలని కోరుకుంటున్నామని చెప్పారు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లు అధికారంలో ఉండే అవకాశం లేదని జోస్యం చెప్పారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలు తమ పార్టీ చేయదని కుండ బద్దలు కొట్టారు. మోదీ జన్మదినం సందర్భంగా.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని టీ బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు వెల్లడించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు మోదీ ఏ25 సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా బ్లడ్ డొనేషన్, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే కేంద్ర పథకాల లబ్ధిదారులను నేరుగా కలవాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించిందని అన్నారు.

# రేవంత్ అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణ..

సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకువచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగానే ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలను భారత్‌కు, తెలంగాణకు, హైదరాబాద్‌కు తీసుకురావడమే తన అమెరికా పర్యటన ఏకైక ఉద్దేశమని చెప్పారు. దేశ నిర్మాణం, యువత భవిష్యత్తు విషయాల్లో రాజకీయాలు, ఎన్నికలకు అతీతంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని తాను ఎప్పుడూ విశ్వసిస్తానని పేర్కొన్నారు. తన పర్యటన రద్దయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ప్రతినిధి బృందం ముందుగా నిర్ణయించిన ప్రకారం అమెరికా వెళ్లి, అప్పటికే ఖరారైన కార్యక్రమాలను కొనసాగించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 30న రేవంత్ హైదరాబాద్ తిరిగి రానున్నట్టు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అమెరికా పర్యటనలో న్యూయార్క్‌లో ఘన స్వాగత కార్యక్రమం, ప్రముఖ అమెరికన్ విద్యా సంస్థలతో ఉన్నత స్థాయి సమావేశాలు కూడా ఉండేవని యూఎస్ఏ ఐఓసీ తెలంగాణ విభాగం తెలిపింది. హైదరాబాద్‌ను విద్య, ఆవిష్కరణలు, నైపుణ్యాలు, పరిశోధనలకు ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ లక్ష్యానికి, ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాల ద్వారా ఊతమివ్వడమే ముఖ్యమంత్రి అమెరికా పర్యటన ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. సీఎం పర్యటనకు అనుమతించి నిరాకరించినా హార్వర్డ్ యూనివర్శిటీ, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నార్త్ ఈస్టర్న్ యూనివర్శిటీ, వర్జీనియా టెక్ తదితర ప్రముఖ విద్యాసంస్థలతో అవగాహనా ఒప్పందాలు, భాగస్వామ్య కార్యక్రమాలను అధికారులు కొనసాగించనున్నట్టు తెలిపింది. గుజరాత్ ముఖ్యమంత్రికి అమెరికా పర్యటనకు అనుమతి ఇచ్చి, తెలంగాణ ముఖ్యమంత్రికి అనుమతి నిరాకరించడాన్ని ఐఓసీ-యూఎస్ఏ వైస్ చైర్మన్ జార్జి అబ్రహం ప్రశ్నించారు. ఇది ఆందోళన కలిగించే స్పష్టమైన ద్వంద్వ ప్రమాణమని అన్నారు. జార్జి అబ్రహంతో పాటు అమెరికాలోని ఐఓసీ అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియన్, ఐఓసీ-యూఎస్ఏ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ సమాలా, తెలంగాణ చాప్టర్ చైర్మన్ రామ్మోహన్ గాదుల, తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి గంగసాని, ఐఓసీ-యుఎస్ఏ జాతీయ ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర వేముగంటి, తెలంగాణ చాప్టర్ ప్రధాన కార్యదర్శి నరేందర్ యెల్మారెడ్డి తదితరులు కూడా స్పందించారు. ాశ్రీంశీ =ముం - బ్రేకులు ఫెయిల్ కావడంతో చెట్టును ఢీకొట్టి వాహనం.. కానిస్టేబుల్ మృతి తెలంగాణను విద్య, సాంకేతికత, ఆవిష్కరణలు, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ప్రపంచ స్థాయి పోటీ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికోణానికి ఐఓసీ-యూఎస్ఏ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. భారతీయ యువత ప్రయోజనాలు రాష్ట్రాల అభివృద్ధి ప్రారంభమయ్యే చోట రాజకీయ విభేదాలు ముగియాలని ఆకాంక్షించారు. 'రాజకీయ అనుమతి నిరాకరించవచ్చు... కానీ తెలంగాణ ఆకాంక్షలను నిరాకరించలేరు. తెలంగాణ రైజింగ్ వెనుక ఉన్న వేగం కొనసాగుతుంది' అని ఐఓసీ-యూఎస్ఏ ఆ ప్రకటనలో పేర్కొంది.

# అమీన్ పూర్లో ప్రభుత్వ సీలింగ్ భూములపై రీ-లేఅవుట్లు

**నిర్మాణాలు, భారీ స్థాయి విక్రయాలపై సమగ్ర దర్యాప్తు చేయాలి అడ్వకేట్ వి. రవికృష్ణ**

**1035, 1036, 1042, 1043, 1044 సర్వే నంబర్లపై జిల్లా కలెక్టర్‌కు అత్యవసర ప్రజా ప్రయోజన ఫిర్యాదు**

సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్) : అమీన్ పూర్, మండలంలోని సర్వే నంబర్లు 1035, 1036, 1042, 1043, 1044 మరియు సంబంధిత భూములపై, భూముల అసలు స్వభావం, ప్రభుత్వ సీలింగ్ భూముల స్థితి, పాత లేఅవుట్లు, రీ-లేఅవుట్లు, నిర్మాణాలు, రిజిస్ట్రేషన్లు కోట్ల రూపాయల విలువైన విక్రయ కార్యకలాపాలపై సమగ్ర రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్, మున్సిపల్ మరియు పోలీస్ దర్యాప్తు చేపట్టాలని అడ్వకేట్ వి. రవికృష్ణ సంగారెడ్డి జిల్లా కలెక్టర్కు సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీఓ, అమీన్ పూర్ తహసీల్దార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ, అమీన్ పూర్ జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఏ, సైబరాబాద్ పోలీస్ అధికారులకు సమగ్ర ప్రతినిధిత్వం సమర్పించారు. 2014 ఫిబ్రవరి 21న తెలంగాణ హైకోర్టు ఇచ్చిన కామన్ ఆర్డర్‌లో అమీన్ పూర్ తదితర ప్రాంతాల్లోని భూములకు సంబంధించి ప్రైవేట్ పట్టా భూములు, ప్రభుత్వ భూములు, వివిధ రకాల అసైన్డ్ భూములు ఉన్నట్లు చారిత్రక రికార్డుల ఆధారంగా ప్రస్తావించబడిందని రవికృష్ణ తెలిపారు. ప్రతి భూమి యొక్క ప్రస్తుత హక్కు, వర్గీకరణ మరియు బదలాయింపు సామర్థ్యాన్ని అసలు రెవెన్యూ, సర్వే, అసైన్మెంట్, సీలింగ్, ఇనాం,ఓ ఆర్ సి, మ్యూటేషన్ రికార్డుల ఆధారంగా ప్రత్యేకంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. సర్వే నంబర్లు 1035, 1036లోని భూమికి సంబంధించి 1999లో ఆర్డీవో, సంగారెడ్డి జారీ చేసినట్లు పేర్కొంటున్న పత్రం తమ వద్ద ఉందని, దాని అసలు ఇనాం,ఓ ఆర్ సి, ఫైల్‌ను అధికారులు పరిశీలించాలని రవికృష్ణ కోరారు. ఓ ఆర్ సి చట్టబద్ధతపై ముందుగానే తుది నిర్ణయం తీసుకోకుండా, అసలు దరఖాస్తు, నోటీసులు, విచారణ రికార్డులు, ఇనాం వర్గీకరణ, సీలింగ్ రికార్డులు, మ్యూటేషన్, ప్రీమియం, దరఖాస్తుదారుడి అర్హత మరియ ఓ ఆర్ సి ఆధారమైన పూర్తి రికార్డులను పరిశీలించాలని ఆయన కోరారు. 1042, 1043, 1044 సర్వే నంబర్లకు సంబంధించిన అందుబాటులో ఉన్న రెవెన్యూ ఎన్‌క్రోచ్‌మెంట్ పత్రాలు కొన్ని భాగాలను సీలింగ్ లాండ్స్ పేర్కొంటూ, వాటిపై ఆక్రమణ నిర్మాణాలను ప్రస్తావిస్తున్నాయని ప్రతినిధిత్వంలో పేర్కొన్నారు. అందువల్ల ఈ సర్వే నంబర్లకు సంబంధించి అసలు ప్రభుత్వ రికార్డులను పిలిపించి భూమి వర్గీకరణ, విస్తీర్ణం, ప్రభుత్వంలో వెస్టింగ్, ప్రస్తుత స్వాధీనం, నిర్మాణాలు, లేఅవుట్లు, తదుపరి రిజిస్ట్రేషన్లు మరియు బిల్డింగ్ అనుమతులు అన్నింటినీ సర్వే నంబర్ వారీగా పరిశీలించాలని కోరారు. రీ-లేఅవుట్లు, ఫ్లస్ వన్ ఇళ్లు రూకోటి.1.50 లక్షలు నుంచి రూ.2 కోట్ల వరకు విక్రయాలపై దర్యాప్తు, ప్రస్తుతం సంబంధిత భూముల్లో కొన్ని ప్రాంతాల్లో తాజా రీ-లేఅవుట్ కార్యకలాపాలు, జి ప్లస్ వన్ అంతస్తుల ఇళ్ల నిర్మాణం జరుగుతున్నట్లు సమాచారం ఉందని, ఒక్కో ఇంటిని సుమారు రూ.కోటి1.50 లక్షలు నుంచి రూ.2.00 కోట్లకు మార్కెట్ చేస్తున్నట్లు లేదా విక్రయానికి ఉంచుతున్నట్లు ప్రతినిధిత్వంలో పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని అధికారులు స్వతంత్రంగా భౌతిక పరిశీలన, మున్సిపల్ రికార్డులు, రిజిస్ట్రేషన్ రికార్డులు మరియు ఇతర ఆధారాల ద్వారా ధృవీకరించాలని కోరారు. వందల కోట్ల ఆర్థిక లావాదేవీల కోణంలో దర్యాప్తు చేయాలి ఇలాంటి కార్యకలాపాలు అనేక ప్లాట్లు, ఇళ్లు వివిధ లావాదేవీలకు సంబంధించినవిగా తేలితే, మొత్తం వ్యవహారంలో భారీ స్థాయి ఆర్థిక లావాదేవీలు అనేక మంది కొనుగోలుదారులు ప్రభావితమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల మొత్తం భూమి విస్తీర్ణం, సృష్టించిన ప్లాట్లు, నిర్మించిన ఇళ్లు, విక్రయాలు, పొందిన మొత్తాలు, బిల్డర్లు, ఫైనాన్షియర్లు, మధ్యవర్తులు మరియు తుది లబ్ధిదారులను గుర్తించాలని కోరారు. ప్రభావశీల వ్యక్తుల పాత్రపై దర్యాప్తు. తనకు అందిన సమాచార ప్రకారం మాజీ స్థానిక మున్సిపల్ చైర్మన్ కుమారుడు మరియు కొంతమంది బిల్డర్లు డెవలపర్లు ఈ కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉండవచ్చని సమాచారం ఉందని రవికృష్ణ తెలిపారు. అయితే ఎవరి ప్రమేయాన్నీ నిర్ధారిత వాస్తవంగా తాను ప్రకటించడం లేదని, రిజిస్ట్రేషన్, రెవెన్యూ మరియు ఆర్థిక రికార్డుల ఆధారంగా స్వతంత్ర దర్యాప్తు ద్వారా మాత్రమే వాస్తవాలను నిర్ధారించాలని ఆయన స్పష్టం చేశారు. అనేక వ్యక్తులు, వరుస ఆస్తి లావాదేవీలు, రీ-లేఅవుట్లు, నిర్మాణాలు మరియు భారీ ఆర్థిక లావాదేవీల అంశం ఉన్నందున సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో సమన్వయంతో దర్యాప్తు జరపాలని కోరారు. అవసరమైతే, చట్టపరంగా సముచితమైన సందర్భంలో లేదా ఇతర ప్రత్యేక దర్యాప్తు విభాగానికి ఆర్థిక అంశాలను అప్పగించి బ్యాంకు లావాదేవీలు, విక్రయ సొమ్ము, బిల్డర్లు కాంట్రాక్టర్లకు చెల్లింపులు, మధ్యవర్తులు, ఫైనాన్సింగ్ తుది లబ్ధిదారులను గుర్తించాలని కోరారు. బహుళ వ్యక్తులు, నిరంతర కార్యకలాపాలు, రీ-లేఅవుట్లు, ఆర్థిక లావాదేవీలు వంటి అంశాలు దర్యాప్తులో నిర్ధారణ అయితే, చట్టపరమైన నిబంధనలు వర్తిస్తాయా అనే అంశాన్ని సంబంధిత పోలీస్ అధికారులు సాక్ష్యాల ఆధారంగా పరిశీలించాలని కోరారు. అమాయక కొనుగోలుదారులను రక్షించాలి. ప్రస్తుతం ఇలాంటి ఆస్తులను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్న అమాయక ప్రజలు భారీ మొత్తాలను చెల్లించి తరువాత హక్కు, సర్వే గుర్తింపు లేదా ప్రభుత్వ భూమి వివాదాల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని రవికృష్ణ హెచ్చరించారు. అందువల్ల భూముల అసలు స్థితి నిర్ధారించే వరకు అనధికారిక రీ-లేఅవుట్లు, నిర్మాణాలు మరియు కొత్త థర్డ్-పార్టీ హక్కుల సృష్టిని చట్టపరమైన అధికారాల పరిధిలో నిరోధించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమి రక్షణ ప్రజల డబ్బు రక్షణ రెండూ అత్యవసరం. సర్వే నంబర్ల వారీగా జాయింట్ ఫిజికల్ సర్వే, అసలు రెవెన్యూ రికార్డుల పరిశీలన, రిజిస్ట్రేషన్ లావాదేవీల పూర్తి ట్రేసింగ్, మున్సిపల్ అనుమతుల ధృవీకరణ, ఆర్థిక లావాదేవీల దర్యాప్తు బాధ్యుల గుర్తింపుతో సమగ్ర చర్యలు తీసుకోవాలని రవికృష్ణ కోరారు. ఈ అంశాన్ని పరిగణించి, చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ అన్ని సంబంధిత అధికారులను అడ్వకేట్ రవికిష్ణ కోరారు.

## నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం..

బీజేపీ నేతలు నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయలేకపోయారని, ఇప్పుడు సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్మూర్‌లో పామాయిల్ పరిశ్రమ రాబోతోందని, వ్యవసాయ రంగంలో నిజామాబాద్ రాష్ట్రంలోనే మేటి జిల్లాగా నిలుస్తోందని అన్నారు. జిల్లా అభివృద్ధినే ధ్యేయంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఆ కారణంతోనే యూఎస్ పర్యటనకు.. కేంద్రం అనుమతి నిరాకరించింది

తన అమెరికా పర్యటనకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలతోపాటు ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి గత బుధవారం అర్ధరాత్రి న్యూఢిల్లీ నుంచి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. లండన్ పర్యటన ముగించుకుని.. అనంతరం యూఎస్‌లో ఆయన పర్యటించాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించింది. ఆయన పర్యటనను ఎందుకు నిరాకరించామో కూడా వివరించింది. అయితే సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ యూఎస్ పర్యటనను కేంద్రం కావాలనే అడ్డుకుందంటూ ఆయన మండిపడ్డారు. ఇంకోవైపు సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అమెరికా విభాగం అసంతృప్తి వ్యక్తం చేసింది. గుజరాత్ సీఎంకు యుఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎంకు నిరాకరించడం.. ద్వంద్వ వైఖరికి నిదర్శమని ఆరోపించింది.

## ఏపీ మద్యం రవాణా స్కామ్

సుదర్శన్ కన్‌స్ట్రక్షన్‌కు కాంట్రాక్టులు ఇప్పించేందుకు రూ.28 కోట్ల ముడుపులు తీసుకున్నట్లు అధికారులు ఆధారాలు సేకరించారు. రవాణా ద్వారా వచ్చిన ఆదాయంలో 96 శాతం సిండికేట్ ఖాతాలకు వెళ్లగా.. సిగ్మా సంస్థకు 4 శాతం ముడుపులు మళ్లించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

## విభిన్న సంస్కృతులకు నిలయం పటాన్ చేరు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఆర్ సి పురంలో ఘనంగా ఓనం వేడుకలు**




సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)రామచంద్రపురం, విభిన్న సంస్కృతులకు నిలయం పటాన్ చేరు నియోజకవర్గమని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్ ఎన్ గార్డెన్స్ లో కేరళ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనం వేడుకలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చేరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమానికి పాటుపడుతున్నామని తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరి పండుగలను సంప్రదాయాలను గౌరవిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, మెట్టు కుమార్ యాదవ్, పరమేష్ యాదవ్, విశాల్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు చెలగాటం

కూకట్‌పల్లి ఘటనతో కల్లు ఉత్పత్తిపై అనుమానాలు బలపడ్డాయఇ. గ్రామాల్లో సరిగా ఉత్పత్తి లేకున్నా హైదరాబాద్‌లో భారీగా కల్లు ఉన్నట్లు డిపోలు నడుపుతున్నారు. తాటి, ఈత చెట్ల నుంచి సీజన్ వారీగా మాత్రమే కల్లు వస్తుంది. ఒక్కో చెట్టు నుంచి గరిష్ఠంగా 12 లీటర్ల కల్లు తయారవుతుంది. వాస్తవానికి డిసెంబరు నుంచి కల్లు తీయడం మొదలు పెడతారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో కల్లు ఉత్పత్తి బాగా ఉంటుంది. మే, జూన్ నెలల్లో కల్లు ఉత్పత్తి తగ్గుతుంది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో కల్లు ఉత్పత్తి ఉండదు. ఆ నాలుగు నెలల్లో గీత కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కరు. కానీ.. నగరంలోని కల్లు డిపోల్లో మాత్రం అన్ని సీజన్‌లలోనూ నిరంతరాయంగా కల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. సీజన్ లేనప్పుడు.. కల్లు ఉత్పత్తి కాకున్నా.. విక్రయాలు ఎలా సాధ్యమనేది ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చెప్పడం లేదు. ఇటీవల కూకట్‌పల్లి ఘటనతో కల్లు దుకాణాలపై మళ్లీ ప్రజల్లో ఆందోళన వస్తోంది. వీటిని ఎత్తేయాలని కోరుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్లు దుకాణాలను నగరాల నుంచి ఎత్తేయాలని అంటున్నారు. రాష్ట్రంలో 77.78 లక్షల ఈత, తాటి చెట్లు- ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అత్యధిక చెట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఈత చెట్లు-న్నాయి. ఇక్కడ తాటిచెట్ల సంఖ్య తక్కువే. రాష్ట్రంలో 4,064 తాడి సహకార సంఘాలు ఉన్నాయి. వాటి పరిధిలో 4,697 కల్లు తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో 1,95,391 మంది సభ్యులున్నారు. తాటిచెట్టు ఎక్కి కల్లు తీస

## పేద ప్రజల దైవం శ్రీధర్ బాబు

**-యువజన కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు జెమినీ గౌడ్**



రామగిరి, ఆగస్టు 23(ది క్రైమ్ న్యూస్):-పేద ప్రజల దైవం మంత్రి శ్రీధర్ బాబు అని యువజన కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు జెమినీ గౌడ్ అన్నారు. ఆదివారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన కూనారపు రాధ కు 51 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును జూలపల్లిలో అందజేశారు. ఈ సందర్భంగా జెమినీ గౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఆదుకునే దైవం మంత్రి శ్రీధర్ బాబు అని ఎవరైనా ఆపద ఉందని ఆసుపత్రులకు వెళితే శీను బాబు ద్వారా వేలాదిమందికి చికిత్సలు చేయించిన ఘనత మంత్రి శ్రీధర్ బాబుది అని అన్నారు. గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేపర్లు గత పాలకుల కు ఇస్తే చెత్తాచెదారాల్లో పడ్డాయని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పత్రాలు ఇస్తే గడువు లోపల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. చెక్కు అందజేసిన రాధా కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కమాన్‌పూర్ మండలంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంత్రి చే ప్రారంబొత్సవం**



రామగిరి,ఆగస్టు 23(ది క్రైమ్ న్యూస్):- కమాన్‌పూర్ మండలంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు మండల కేంద్రంలో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించనున్నారు.అనంతరం ఆదివరాహా స్వామి దేవాలయానికి రూ.95 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తారు. కమాన్‌పూర్ గ్రామంలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఈజీఎస్ లో నిర్మించిన రోడ్డు పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామం నుండి మంగపేట కు వెళ్లే దారిలో రూ.3.05 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఆదివరాహ స్వామి జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొంటారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు కోరుతున్నారు.

## కళాకారునికి పురస్కారం అందజేత



రామగిరి, ఆగస్టు 23(ది క్రైమ్ న్యూస్):- కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామానికి చెందిన పులిపాక కృషి కళా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం మెమొంటోను అందజేశారు. ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని పురస్కరించుకొని కృషి కల్చరల్ అకాడమీ వారు జానపద కళోత్సవాలను ఘనంగా నిర్వహించారు పోల్ ఇండియా పథకాల విజేత నటులు కాసిపాక రాజమౌళి జ్యోతి ప్రజ్వలన చేశారు .అనంతరం పులిపాక బానేష్ కు మేముంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి, అట్ల జగ్గయ్య ,జనగామ శ్రీనివాస్ ,పండుగ రాజేశ్వరరావు, సిరిపురం శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, పాల నరేష్ ,వేముల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 28నే రాఖీ పండుగ.. పండితుల స్పష్టత!

రామగిరి, ఆగస్టు 23(ది క్రైమ్ న్యూస్):- ఆగస్టు 28నే రాఖీ పండుగ.. పండితుల స్పష్టత శ్రావణ పౌర్ణమి తిథి ఆగస్టు 27 ఉదయం 9:08 గంటలకు ప్రారంభమై ఆగస్టు 28 ఉదయం 9:48 గంటల వరకు ఉండటంతో.. ఈ ఏడాది రాఖీ పండుగను ఆగస్టు 28న జరుపుకోవాలని పండితులు స్పష్టం చేశారు. రాఖీ కట్టడానికి ఆగస్టు 28 ఉదయం 6:23 నుంచి 9:48 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 12:14 నుంచి 1:05 గంటల వరకు (అభిజిత్ ముహూర్తం) అత్యంత శుభప్రదమైన సమయాలు. ఈ ఏడాది భద్ర కాలం సూర్యోదయానికి ముందే ముగిసిపోవడంతో ఆగస్టు 28న రోజంతా రాఖీలు కట్టుకోవడానికి అనుకూలమైన సమయమని పండితులు వెల్లడించారు.

# మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంచార్జ్ కమిషనర్

# సమయపాలన లేని నిరంకుశ, అరాచక పాలన

### మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు తీవ్ర ఆగ్రహం







గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు సమర్థవంతమైన పాలనతో, ప్రజోపయోగ కార్యక్రమాలతో అభివృద్ధి బాటలో దూసుకుపోతుంటే చారిత్రక ప్రాధాన్యత ఉన్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం ఇంచార్జ్ కమిషనర్ నిరంకుశ, అరాచక పాలన కారణంగా ఇది నంబర్ వన్ స్థానానికి బదులు తీవ్ర అభాసుపాలవుతోందని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ?ప్రజలకు సేవ చేయాల్సిన యంత్రాంగం, కమిషనర్ అహంకారపూరిత వైఖరితో సామాన్య కార్మికులను, కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులను నానా తిట్లు తిడుతూ క్షోభకు గురిచేయడం పై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. ?రామగుండం ను నెంబర్ వన్ చేయాల్సింది పోయి అభాసుపాలు చేస్తున్నారు. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన రామగుండం మున్సిపాలిటీని ఇటు పారిశుధ్యంలో, అటు అభివృద్ధిలో ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోటీ పడేలా రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ, ఇంచార్జ్ కమిషనర్ మాత్రం దానికి పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తూ, కనీస పాలనా దక్షత లేకుండా కార్మికులు, కార్యాలయ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని వేధించడం క్షమించరాని నేరం. కార్మికులు, ఉద్యోగుల పట్ల ఈ వైఖరి అత్యంత శచనీయం. వారిని కంటికి రెప్పలా చూసుకోవాల్సింది పోయి శత్రువుల కంటే హీనంగా చూడటం మున్సిపల్ చరిత్రలోనే చీకటి రోజులుగా మారాయి. ?కార్యాలయం లో ఉద్యోగుల సమయం ముగిసే వేళలో రివ్యూ మీటింగులు నిర్వహించడం, అధికారులను సెక్షన్ వారీగా బానిసలుగా చూస్తూ బూతుపురాణం, మానసిక హింసకు గురిచేయడం, పరిపాలనా సంస్కరణలు తెస్తామన్న ముసుగులో కమిషనర్ హద్దు మీరారు. సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా సమావేశాలు పెడుతూ, కార్యాలయ వేళలు ముగిసిన తర్వాత కూడా సిబ్బందిని గంటల తరబడి నిర్బంధిస్తూ నానా తిట్లు తిడుతూ బూతుపురాణం సాగిస్తున్నారు. తోటి మనుషులనే కనీస మానవతా విలువలు లేకుండా, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి పచ్చి బూతులు తిట్టడం, షోకాజ్ నోటీసులతో బెదిరిస్తూ ఉద్యోగాల నుంచి తొలగిస్తానంటూ మానసిక క్షోభకు గురిచేయడం అత్యంత హేయమైన చర్య. ?అభివృద్ధి శూన్యం - కమిషన్ల కక్కుర్తి రాజ్యమేలుతోంది. ప్రజాధనంతో, ప్రజల సంక్షేమం కోసం జరగాల్సిన అభివృద్ధి పనులు పూర్తిగా గాలికొదిలేశారు. రామగుండంలో అభివృద్ధి శూన్యంగా మారగా, అధికారుల అహంకారం, కొందరి నాయకుల కమిషన్ల కక్కుర్తి మాత్రమే నిత్యం రాజ్యమేలుతున్నాయి. ఆఫీస్ వేళల్లో ప్రజా సమస్యలను గాలికొదిలేసి సొంత కార్యక్రమాలకు, కమిషన్ల దందాలకు పెద్దపీట వేస్తున్నారంటే ఇక్కడ పరిపాలన ఎవరి కోసం సాగుతుందో ప్రజలందరూ గమనిస్తున్నారు. దీనిపై కమిషనర్ తక్షణమే సమాధానం చెప్పాలి. ?ప్రజాప్రతినిధుల మౌనం - బాధితుల నిస్సహాయత ప్రజలకు అండగా ఉండాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు కొందరు, ఈ ఇంచార్జ్ కమిషనర్ అరాచకాలకు వత్తాసు పలుకుతూ ఉద్యోగులను మరింత భయభ్రాంతులకు గురిచేయడం దారుణం. అధికార బలంతో కిందిస్థాయి సిబ్బందిని అణచివేస్తున్న తీరును చూస్తుంటే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఇష్టం వచ్చినట్టుగా ఇక్కడున్న అధికారులను బెదిరింపులకు గురిచేస్తుంది మేము చెప్పినట్టు పనిచేయకపోతే ఇక్కడి నుండి వెళ్లిపోవాలని బెదిరిస్తున్న పరిస్థితి ఇంక కొంత అధికారులు మాత్రం రామగుండానికి రావడానికి నిరాకరించడం సిగ్గుచేటు అని ఉన్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యం ఉందా లేక నియంతృత్వ పాలన సాగుతుందా అనే అనుమానం కలుగుతోంది. ఇంచార్జ్ కమిషనర్, మీరు పెద్దపల్లి జిల్లాకు అడిషనల్ కలెక్టర్‌గా వచ్చినప్పటి నుండి స్థానిక సంస్థలు నిర్వీర్యమై అభివృద్ధికి నోచుకోని పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా, మీకు ఇక్కడ పనిచేయడం ఇష్టం లేకపోతే లేదా ఇక్కడి పద్ధతులు మీకు నచ్చకపోతే, మీ ఇష్టప్రకారం వేరే ప్రాంతానికి బదిలీ చేయించుకుని గౌరవంగా వెళ్లిపోండి. అంతేతప్ప, అష్టకష్టాలు పడుతూ నమ్ముకున్న పనులను చేసుకునే పేద కార్మికులను, ఉద్యోగులను, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నానా మాటలు అంటూ వారిని బానిసల్లా చూస్తే మాత్రం ఈ ప్రాంత ప్రజలు, కార్మిక లోకం చూస్తూ ఊరుకోదు. ఇప్పటికైనా మీ అహంకారపూరిత పద్ధతి మార్చుకోకపోతే, బాధితులందరినీ, కార్మిక సంఘాలను ఏకం చేసి మీ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా రామగుండంలో భారీ ప్రజా ఉద్యమం చేపడతామని నగునూరి సుమలత రాజు ప్రభుత్వాన్ని, అధికారులను తీవ్రంగా హెచ్చరించారు.

## ఆదివారహ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**- ప్రారంభమైన జయంతి ఉత్సవాలు, - ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్**

**- ఆలయ ఈవో కొసన కాంతారెడ్డి**





రామగిరి,ఆగస్టు 23(ది క్రైమ్ న్యూస్):-కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహ స్వామి జయంతి ఉత్సవాలు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ ఈవో కొసన కాంతారెడ్డి తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డును పూర్తిగా మరమ్మతులు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఆదివారం నుండి 26వ తేదీ బుధవారం వరకు జయంతి ఉత్సవాలు కొనసాగలు ఉన్నాయి. అన్నదాన దాతలు ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన రంగారెడ్డి జిల్లాలో స్థిరపడ్డ వ్యాపారవేత్త మాదాసు సుజాత రవీందర్ లు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆదివారం సా॥ 6-30 ని॥లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం సా॥ 7-00 గం॥లకు అంకురార్పణ, రక్షాబంధనం, మృత్యంగ్రహణం. 24వ తేదీ సోమవారం ఉ॥ 8-30 ని॥ల నుండి నిత్యాభిషేకం, గోపూజ, ఉ॥ 10-00 గం॥ల నుండి ఆదివరాహ హవనము, సా॥ 6:30 ని॥లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, నిత్యపూర్ణాహుతి, 25వ తేదీ మంగళవారం ఉ॥ 8-30 ని॥లకు నుండి నిత్యాభిషేకం, గోపూజ, ఉ॥ 10-00 గం॥లకు శ్రీ ఆదివరాహ స్వామి వారి కళ్యాణ మహోత్సవము, మ॥ 12:30 ని॥లకు నుండి నిత్యాపూర్ణాహుతి, సా॥ 6:30 ని॥లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, నిత్యపూర్ణాహుతి ఉ 5:00 గం।లకు సుప్రభాతం, నిత్యతిరువారాధన సేవాకాలం, 26వ తేదీ బుధవారం ఉ 9:00 గం॥లకు జయంతి సందర్భంగా అష్టోత్తర శతఘటాభిషేక. మహోత్సవము 108 కలశములతో అభిషేకం ఉ 11:30 ని॥లకు సత్యపూర్ణాహుతి, మా. 12:00 గ॥లకు అదివరాహ స్వామి వారికి భక్తులదే సమర్పించబడిన రజత కవచధారణ, మహాప్రసాద వితరణ శ్రీ ఆదివరాహస్వామి సన్నిధిలో తేది: 24, 25,23 రోజులలో జరుగు జయంతి ఉత్సవాల సందర్భంగా విచ్చేసిన భక్తులకు మూడు రోజుల అన్నదాన కార్యక్రమం జరుపబడును అని తెలిపారు. జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇతర మంత్రులు జిల్లా అధికారులు అలాగే మండల అధికారులు హాజరు కానున్నారని తెలిపారు.

## మాట ఇస్తే తప్పడు మడమతిప్పడు

**- జనం కష్టాలలో తోడుంటానని నాడు**

**- ఇచ్చిన హామీ నెరవేర్చిన మంత్రి శ్రీధర్ బాబు.**

**- తీరానున్న రైతుల కష్టాలు....**

**- బ్రిడ్జికి నేడు మంత్రి శ్రీధర్ బాబుచే శంకుస్థాపన...**



రామగిరి,ఆగస్ట్ 23(ది క్రైమ్ న్యూస్):- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఇచ్చిన హామీ తో పాటు మూడు కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో రాజాపూర్ నుండి మంగపేటకు వెళ్లే రహదారి మండల వాగు పైన నిర్మించనున్న బ్రిడ్జికి నిధులు విడుదల చేయించారు. ఈ బ్రిడ్జి పూర్తి అయితే రైతుల కష్టాలు తొలగనున్నాయి.వందలాది సంవత్సరాల రైతుల కల తీరని ఉంది. వాగు వచ్చిందంటే చాలు రైతులు అవతలి వైపుకు వెళ్లాలంటే 10 కిలోమీటర్ల దూరం నుండి తిరిగి రావాల్సి వచ్చేది. ప్రస్తుతం రైతుల తిప్పలు తీరని ఉన్నాయి. గతంలోని ప్రజాప్రతినిధులు పట్టించుకోక రైతులు ఇబ్బందులకు గురయ్యారు. గత ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కమాన్ పూర్, కిష్టం పల్లె, రాజాపూర్, గుండారం గ్రామ రైతులకు ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నారు. గుండారం రిజర్వాయర్ నుండి వచ్చే బండల వాగు పైన మూడు కోట్ల 90 లక్షల వ్యయంతో బ్రిడ్జిని మంజూరు చేయించారు. ఆయా బ్రిడ్జిని సోమవారం భూమి పూజ చేయనున్నారు. ఈ బ్రిడ్జి పూర్తి అయితే రైతులకు ఇబ్బందులు తొలగి నేరుగా తమ పొలాల్లోకి వెళ్లేలా ఉంటుంది.బ్రిడ్జి మంజూరు చేయించిన రాష్ట్రమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

### శ్రీధర్ బాబు చేసిన సహాయానికి రైతులు మర్చిపోరు.

**పిడుగు నరసయ్య, గుండారం మాజీ సర్పంచ్.**



రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును గుండారం, కమాన్ పూర్, రాజాపూర్, కృష్ణం పల్లె ,గ్రామాల రైతులు మర్చిపోరని గుండారం మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం రోజున రాజాపూర్ - మంగపేట దారి బండల వాగు కు నిధులు విడుదల చేయించి బ్రిడ్జి పూర్తయితే రైతుల కు చేసిన సేవలను మర్చిపోరని నరసయ్య పేర్కొన్నారు. ఆయా నాలుగు గ్రామాల ప్రజలు శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటారని రైతుల తరపున నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## చలానాలే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు

## ప్రయాణికులకు అవగాహనెక్కడా మరీ!

**గ్రామీణ ప్రాంతాల వారికి ట్రాఫిక్ నిబంధనలు తెలియక అయోమయానికి గురవుతున్న వైనం.**

**మహేశ్వరం ట్రాఫిక్ పోలీసుల తీరుపై గ్రామీణ ప్రాంత ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి.**



మహేశ్వరం ఆగస్టు 23, (ది క్రైమ్ న్యూస్, ప్రతినిధి వత్తుల భాస్కర్), :ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించి, రోడ్డు భద్రతకు సహకరించాల్సిన ట్రాఫిక్ పోలీసులు కేవలం చలానాలు విధించడానికే పరిమితమవుతున్నారంటూ మహేశ్వరం పరిసర ప్రాంతాల ప్రయాణికులు, వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పక్కన కెమెరాలతో నిలబడి వాహనాల ఫొటోలు తీసి చలాన్లు విధిస్తున్నారని, నిబంధనలపై ముందుగా అవగాహన కల్పించడంపై తగినంత దృష్టి పెట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకంగా నంబర్ ప్లేట్ల విషయంలో ఫ్యాన్సీ నంబర్ ప్లేట్ల పేరుతో వాహనదారులకు భారీగా చలాన్లు విధిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చర్యలు తీసుకోవడం అవసరమే అయినప్పటికీ, చిన్నపాటి నిబంధనల విషయంలోనూ ముందుగా అవగాహన కల్పించి, ప్రజలకు నిబంధనలు స్పష్టంగా తెలియజేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ట్రాఫిక్ పోలీసుల అధికారిక మార్గదర్శకాల ప్రకారం నంబర్ ప్లేట్లపై ఫ్యాన్సీ లెటరింగ్, పేర్లు, చిత్రాలు వంటి వాటికి అనుమతి లేదనే సంగతి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రయాణికులకు తెలియక అయోమయానికి గురవుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల వాహనదారులు కోరుతున్నారు. ప్రధాన మండల కేంద్రాల వద్ద ట్రాఫిక్ నిబంధనలు, నంబర్ ప్లేట్ల నిబంధనలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలపై జరిమానాలు విధించడం మాత్రమే కాకుండా "నిబంధనలు ఎందుకు పాటించాలి?" అనే విషయాన్ని ప్రయాణికులకు అర్థమయ్యేలా చెప్పి, అనంతరం ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటే ట్రాఫిక్ పోలీసులు ప్రజల మధ్య మరింత విశ్వాసం ఏర్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రయాణికులకు ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, నిబంధనలపై స్పష్టతను కల్పించాలని మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రయాణికులు కోరుతున్నారు.

### ముందు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి.



**అంగోత్ రాజు నాయక్ మహేశ్వరం మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు.**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలు తెలిసేలా తప్పనిసరిగా ట్రాఫిక్ పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించడంతో పాటు వేగ నియంత్రణ, ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్స్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. ముఖ్యంగా మహేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండదు కావునా మహేశ్వరం ప్రాంతాల్లో ఉన్న రైతులు ఎక్కువగా తుక్కుగూడ మార్కెట్ కు తిరుగుతుంటారు. వారికి ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు చేసి ప్రయాణాలు సౌకర్యవంతంగా సాగేల ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టాలి.

### ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తాం.



ప్రయాణికులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా త్వరలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాము. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, వేగ నియంత్రణ పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్ల వాడకం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాము. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా మా సిబ్బంది పనిచేస్తున్నారు.

# సంపాదకీయం

## తెలంగాణ బిజెపి నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి !

నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటాలి.

# 'ఇవి' విప్లవం... ప్రకృతిపై ప్రభావం!



ప్రపంచం ఇప్పుడు ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి)వైపు వేగంగా అడుగులు వేస్తున్నది. భారతదేశం సైతం నగరాలను కాలుష్య రహితం చేయడానికి ఇవిలకు ప్రాధాన్యత ఇస్తున్నది. తెలుగు రాష్ట్రాల్లోనూ దీనికి సంబంధించి కార్యాచరణ కొనసాగుతున్నది. హైదరాబాద్‌ను కాలుష్యంనుంచి విముక్తి చేయడానికి 'క్యూర్' పరిధిలో ఇవి ఆటోలకు ప్రోత్సాహకాలు, సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నగరాల్లో కాలుష్య నివారణకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తున్నది. అయితే ఇవిల వల్ల పట్టణాలు, నగరాల్లో కాలుష్యాన్ని కొంతమేర నివారించగలిగినా.. వాటి తయారీకి అవసరమయ్యే ఖనిజాల కోసం గ్రామాలు, అడవులు, పర్వతాలు, తద్వారా ప్రకృతికి ఎంత మేర నష్టం జరుగుతుందో ప్రభుత్వాలు ఒక అంచనా వేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. సాధారణ పెట్రోల్ కారు కంటే ఇవి కారును తయారు చేయడానికి ఆరు రేట్లు ఎక్కువ ఖనిజాలు అవసరమవుతాయని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది. ఎలక్ట్రిక్ కార్లలో బ్యాటరీలు, మోటార్లు, విద్యుత్ వ్యవస్థల కోసం రాగి, లిథియం, నికెల్, కోబాల్ట్, గ్రాఫైట్ వంటి ఖనిజాలు ఎక్కువగా అవసరం కావడమే దీనికి కారణమని తేల్చింది. ఇవి మార్కెట్ పుంజుకుంటుండడంతో ఈ ఖనిజాలకు సైతం డిమాండ్ పెరుగుతున్నది. 2040 నాటికి వీటి డిమాండ్ రెట్టింపవుతుందని ఐఇఎ అంచనా వేసింది. ఇవిల తయారీకి అవసరమయ్యే ఖనిజాలు వెలికి తీయాలంటే పెద్ద గనులు ఏర్పాటు చేసి మైనింగ్ చేయాల్సి ఉంటుంది. దీని కోసం అడవులను నరకడం, కొండలను తొలగించడం వంటి చర్యలు కూడా చేపట్టాల్సి ఉంటుంది. భూములను తవ్వడం, ఖనిజాలను వేరు చేయడం, శుద్ధి చేయడానికి నీరు, విద్యుత్ అవసరమవుతాయి. దీని వల్ల కూడా పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడి వేరే మార్గాల ద్వారా కాలుష్యం పెరగవచ్చు. గనుల ప్రాంతాలను బట్టి వ్యర్థాలు, నీటి కాలుష్యం, నేలపై పడే ప్రభావం వల్ల స్థానిక జీవ వైవిధ్యానికి ముప్పు తలెత్తవచ్చు. ఎలక్ట్రిక్ వాహనాలు వంద శాతం కాలుష్య రహిత వాహనాలు కావు. పెట్రోల్ కార్లతో పోలిస్తే మన దేశంలో వీటి జీవిత కాల ఉద్గారాలు సుమారు 20% మాత్రమే తక్కువగా ఉన్నాయని అనేక నివేదికలు చెప్తున్నాయి. మరోవైపు ఇవి తయారీకి అవసరమయ్యే ఖనిజాలు తవ్వే సమయంలో, వాటిని శుద్ధి చేసే సమయంలో, బ్యాటరీ తయారు చేసే సమయంలో పర్యావరణంపై తీవ్ర ప్రభావం ఉంటుంది. అంటే ఇవిల ద్వారా ఓ వైపు నగరాల్లో కాలుష్యాన్ని తగ్గిస్తూ.. గనుల తవ్వకాల పేరుతో మరో చోట పర్యావరణానికి హానీ చేస్తున్నామా? అనేది మనం నిర్ధారించుకోవాల్సి ఉన్నది. గ్రాష్ట్రంఎంఅఎంచాశ్రీంశీ =ముః – 'స్మూల్ రీక్ కరో' ఇక్కడ ఎప్పుడు? 2025 నాటికి ప్రపంచ ఇవి బ్యాటరీ వినియోగం 1.2 టెరావాట్ గంటలకు చేరింది. 2020తో పోలిస్తే ఏది ఏడు రేట్లు ఎక్కువ. భవిష్యత్తులో ఈ డిమాండ్‌ను తట్టుకోవాలంటే వాడేసిన బ్యాటరీలను రీసైక్లింగ్ చేయడం అత్యంత కీలకం. 2040 నాటికి అవసరమైన ఖనిజాల్లో 20 శాతం వాటా రీసైక్లింగ్ ద్వారానే వస్తుందని అంచనా. దీంతో రీసైక్లింగ్‌పై ప్రభుత్వాలు ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలి.

## పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం

### సమస్యలపై చర్చించేలా అవకాశం : మంత్రి సీతక్క

హైదరాబాద్ : పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తోందని, బీఆర్‌ఎస్ హయంలో శాసనసభలో ప్రొటెస్ట్ చేస్తే సస్పెండ్ చేసే వారని, తెలంగాణ ఏర్పడిందే నియామకాల మీదని అలాంటి నియామకాలపై అధికారంలో వున్నపుడు బీఆర్‌ఎస్ స్పందించలేదని మంత్రి సీతక్క ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ లాబీలో మంత్రి మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం రాగానే 30 వేల ఉద్యోగాలతో పాటు, జాబ్ నోటిఫికేషన్‌లు ఇచ్చామన్నారు. అధికారం పోయాక బీఆర్‌ఎస్ నేతలకు నిరుద్యోగులు గుర్తుకు వచ్చి ప్రొటెస్ట్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. అసెంబ్లీ పోడియంలోకి వెళ్లినా.. ప్లకార్డులు ప్రదర్శించినా.. గత ప్రభుత్వం సస్పెండ్ చేసేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడంలేదని మంత్రి సీతక్క అన్నారు. గతంలో నిరసనలను అణగదొక్కిన బీఆర్‌ఎస్.. ఇప్పుడు నిరసనకు దిగడం ఆశ్చర్యకరమన్నారు. బీఆర్‌ఎస్ నిరసనలతో రాష్ట్రంలో ఎంత ప్రజా స్వామ్యం వుందో అర్థం అవుతుందని, ఉద్యోగాల భర్తీలో వున్న చిక్కు ముడులను విప్పి నియామకాలు చేపట్టామని చెప్పారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారామె. తండాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నామని, తండాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చే అంశం చర్చిస్తున్నామన్నారు. 1936 నాటి రెవెన్యూ గ్రామాలే ఇంకా కొనసాగుతున్నాయని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. కాగా దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు సరికాదని, దివ్యాంగులను కించపరిచేలా ఉన్నాయని.. దీని వెనుక వేరే ఆలోచన కనిపిస్తోందని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌లో ఫ్యూడల్ భావజాలం ఉందని, ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. దేవుడు ఇచ్చిన జన్మకు ఎవరు ఏం చేస్తారన్నారు. ఇప్పటికైనా అలాంటివి మానుకోవాలన్నారు. దివ్యాంగులుగా ఉన్న ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారని, ఇతరుల సమర్థతను గుర్తించాలన్నారు. ఈ విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## ల్యాండ్ టైటిటలింగ్ యాక్ట్‌తో భూములు లాక్కునే స్థితి

### అసెంబ్లీలో చట్టం రద్దుపై సిఎం చంద్రబాబు

అమరావతి : ఏపీ అసెంబ్లీలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆలోచన లేకుండా గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చింది అని విమర్శించారు. న్యాయవాదులు గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ వివాదాలు పెరిగిపోయాయి.. గత ఐదేళ్లలో కుప్పంలో కూడా భూ వివాదాలుపై ఫిర్యాదులు వచ్చాయి.. ఏదైనా భూమిని 22 ఏ అని వేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది.. ప్రభుత్వం ఒప్పుకుంటే మళ్లీ ప్రైవేటు భూమిగా మార్చేస్తారు.. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయింది.. భూమి తరతరాలుగా వారసత్వం ప్రకారం వస్తోంది.. భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తాం రాజముద్ర వేస్తాం.. సీఎం బొమ్మ వేసి అప్పట్లో పాస్ పుస్తకాలు ఇచ్చారు.. భూ సర్వే ద్వారా వివాదాలు పెరిగాయి అందుకే హోల్డ్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి ఉంది అని చంద్రబాబు అన్నారు. ఎంత మంది హైకోర్టుకు భూ వివాదాలపై వెళ్లగలుగుతారు.. గత చట్టం వల్ల ఎవ్వరైనా ఈ భూమి నాది అంటే అది ల్యాండ్ ట్రిబ్యూనల్ కు వెళ్లిపోతుంది.. తద్వారా ప్రైవేటు ఆస్తులు లాగేయాలని చూసారు.. ఈ చట్టం వారసత్వ చట్టానికి విరుద్దంగా ఉంది.. ఈ చట్టంలో ఉన్న పలు సెక్షన్లు రాజ్యాంగ విరుద్దంగా ఉందన్నారు. ఈ చట్టానికి సంభందించి తెచ్చిన 512 జీవోను రహస్యంగా ఉంచారు.. మేం వచ్చాక చట్టాన్ని రద్దు చేస్తామన్నాం.. ఇతర దేశాల్లో ఉన్నవారి భూములు రికార్డులు మార్చితే 2 ఏళ్లలోపు గుర్తించకపోతే డీమ్డ్ టూ బి అని పెట్టేశారు.. ఈ నల్ల చట్టానికి సభ్యులు అందరూ కలిసి మంగళం పాడాలి అని కోరుతున్నాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఎంపిడివో హత్యపై సమగ్ర విచారణ

### కారకులపై చర్య తీసుకోవాలి

### నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన


కాకినాడ : నరసాపురం ఎంపీడీవో వెంకటరమణారావు ఆత్మహత్యకు పాల్పడేలా ప్రేరేపించినవారిపై సిఐడి విచారణ నిర్వహించాలని పలువురు డిమాండ్ చేశారు. ఎంపీడీవో వెంకటరమణారావు ఆకస్మిక మృతికి నిరసనగా బుధవారం సామర్లకోట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీడీవో రమణారావు చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించారు. సామర్లకోట ఎంపీడీవో శ్యాంసుందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సంఘటన ప్రభుత్వ ఉద్యోగుల మనోధైర్యం పై మాయని మచ్చలా మిగిలిందన్నారు. బోటు కాంట్రాక్టర్ రూ.54 లక్షల చెల్లించకపోవ డంతో తీవ్ర మనోవేదనకు గురైన ఎంపీడీవోను ఆత్మహత్యకు పాల్ప డేలా ప్రేరేపించారని తన భార్యకు సందేశంలో చెప్పి జూలై 16న పుట్టినరోజు నాడే తన జీవితాన్ని ముగించుకునేలా చేశారన్నారు. బాధ్యులపై సిఐడి విచారణ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి కర్రి హరికఅష్ణ సత్యారెడ్డి, కార్యాలయం ఏవో మంగతాయారు, మండల పరిధిలో గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకుని రాక్ కార్మికుల నిరసన

విజయవాడ : ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా అక్రమంగా రాక్ కార్మికులను ఉద్యోగాల్లో నుండి తొలగించి నేటితో 100 రోజులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం రాక్ సిరామిక్స్ కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని, 100 రోజుల ఉద్యమం ప్లకార్డులు చేతపట్టుకొని కంపెనీ గేటు ముందు నిరసన తెలియజేశారు. కార్మికులు మాట్లాడుతూ సిరామిక్స్ కంపెనీలో 18, 20 సంవత్సరాల కాలంపాటు తమతో వెట్టి చాకిరీ చేయించుకొని కార్మికులను అర్ధాంతరంగా బయటికి నెట్టేశారన్నారు. లాభాలే పరమావధిగా పనిచేస్తున్న కంపెనీ.. కార్మికులను ఉద్యోగాల్లో నుండి తొలగించి మరిన్ని లాభాలు సంపాదించాలని ప్రయత్నిస్తుందన్నారు. ఆంధ్ర ప్రాంత కార్మికులను తొలగించి ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వలస కార్మికులతో వెట్టి చాకిరీ చేయించడానికి చూస్తుందన్నారు. తమ సమస్యలను పరిష్కారం చేయకపోతే కుటుంబాలతో వంటావార్పు గేటు ముందే చేస్తామని. కార్మికులను సమీకరించి సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్, కార్మికులు చంద్రశేఖర్ గంగాధర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జున్, మంగారావు, అర్జున్ , మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ, నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శుభప్రదం.. శంఖనాదం

హిందువుల వేడుకలు, సంస్కారాలు, పూజలు, శుభ సందర్భాల్లో శంఖాన్ని పూరించడం అనాదిగా కొనసాగుతున్నది. దీనివల్ల దేవుడి ఆశీస్సులు అందుతాయని విశ్వసిస్తారు. శ్రీమహావిష్ణువు చేతిలో పాంచజన్యం అనే శంఖం ఉంటుంది. మహాభారత యుద్ధానికి ముందు శ్రీకృష్ణభగవానుడు పాంచజన్యాన్ని పూరిస్తాడు. అలా అధర్మం మీద యుద్ధం ప్రకటించడానికి శంఖం పూరించడం అనేది ఓ పదబంధంగా మారిపోయింది. ఇక ఆయుర్వేదం ప్రకారం శంఖాన్ని ఊదటం శరీరంలో వాత, కఫ దోషాలను సమతూకంలో ఉంచుతుంది. శ్వాసను నియంత్రించడం ద్వారా ఇది మన శరీర శక్తిని సమన్వయపరుస్తుంది. దీంతోపాటు శంఖనాదం పరిసరాలను శుద్ధిచేస్తుంది. సానుకూల శక్తి తరంగాలను ఉత్పత్తి చేసి ప్రతికూలతలను తొలగిస్తుంది.




ఆధ్యాత్మికం

# పేదింటి గృహప్రవేశానికి 'వెలిచాల' కానుక

**ఇందిరమ్మ ఇల్లు పూర్తయితే.. ఆడబిడ్డ ఇంటికి కొత్త వెలుగు**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



కరీంనగర్ టౌన్,ఆగస్టు 23(ది క్రైమ్ న్యూస్) ఇందిరమ్మ ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు పేద కుటుంబానికి అది భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్‌కు భరోసా. అలాంటి సొంతింటి కల నెరవేరిన వేళ ఆ కుటుంబంతో కలిసి సంతోషాన్ని పంచుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు మరో అడుగు ముందుకేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకునే ఆడబిడ్డలకు తనవంతు సహాయంగా ఇండక్షన్ స్టవ్ లేదా బోళ్ళ సెట్ అందజేస్తానని ప్రకటించారు. ఈ వినూత్న కార్యక్రమానికి చామనపల్లి నుంచి శ్రీకారం చుట్టారు.కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో పల్లె జగదీష్--శిరీష దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆదివారం వెలిచాల రాజేందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెడుతున్న దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబం సొంతింటి గడప తొక్కుతున్న సందర్భం ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. మొట్టమొదటిసారిగా ఈ దంపతులకు ఇండక్షన్ స్టవ్ తో పాటు బోళ్ల సెట్ ను అందజేస్తానని పేర్కొన్నారు.సొంతింటి కలకు ప్రభుత్వ భరోసా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాజేందర్‌రావు తెలిపారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇళ్లకు మంజూరు చేయగా, ఇప్పటికే పెద్ద సంఖ్యలో నిర్మాణాలు పూర్తవుతున్నాయని పేర్కొన్నారు. రెండో విడతలో మరో రెండు లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయంతో పేదలకు సొంతింటి కలను నిజం చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రేకుల షెడ్లు వేసుకుని లేదా గోడల వరకు నిర్మాణం పూర్తిచేసుకుని ఇబ్బందులు పడుతున్న అర్హులైన కుటుంబాలకు కూడా పథకం కింద రూ.2 లక్షల వరకు ప్రభుత్వ సహాయం అందించే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి వారు తమ గ్రామ సర్పంచ్‌ను సంప్రదించి వివరాలు అందించాలని సూచించారు. గృహప్రవేశం వేళ ఓ చిన్న కానుక. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయి గృహప్రవేశం చేసుకునే ప్రతి ఆడబిడ్డ ఇంట్లో ఆనందం మరింత రెట్టింపు కావాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రాజేందర్‌రావు తెలిపారు. ప్రభుత్వం సొంతింటి కలను నెరవేర్చే బాధ్యత తీసుకుంటే.. ఆ ఇంట్లో తొలి అడుగు వేసే కుటుంబంతో తనవంతుగా ఆనందాన్ని పంచుకోవాలన్నదే తన ఉద్దేశమని పేర్కొన్నారు. చామనపల్లి నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం కరీంనగర్ నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

### పద్మశాలీ సంఘ భవనానికి సహకారం

చామనపల్లిలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రాజేందర్‌రావును ఘనంగా సన్మానించారు. సంఘ భవన నిర్మాణానికి తనవంతు సహాయం అందించడంతో పాటు, ప్రభుత్వ పరంగా అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలోనూ రాజేందర్‌రావు పాల్గొన్నారు. గౌడ కులస్తుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఇరుకుల్ల గ్రామంలో విజయలక్ష్మి--రామ్‌రెడ్డి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రాజేందర్‌రావు భూమిపూజ చేశారు. ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేసి నెలలోపు పనులు పూర్తయ్యేలా చూస్తానని, నిర్మాణానికి సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు అందేలా అధికారులతో సమన్వయం చేస్తానని తెలిపారు. అనంతరం ఇరుకుల్లలో కురుమ సంఘం సభ్యులతో కలిసి బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఆయా కార్యక్రమాల్లో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య, భాష వేణి మల్లేశం, మోతె ప్రశాంత్‌రెడ్డి, గుర్రం తిరుపతిరెడ్డి, కమల్‌గౌడ్, కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకర్, జగ్గాని కనకయ్య, కాంగ్రెస్ నాయకులు మూల కృష్ణారెడ్డి అనంతుల రమేష్, పోరండ్ల రమేష్, ఉప సర్పంచ్ గాలిపల్లి రవి, కస్తూరి అశోక్ రెడ్డి,పద్మశాలీ సంఘం అధ్యక్షుడు దూడం మల్లేశం, దాసరి ఆంజనేయులు, భూర్ల లక్ష్మీరాజం, దికొండ శంకరయ్య, గాజంగి రమేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో బీజేపీ మోర్చా కమిటీల నియామకం...



కుత్బుల్లాపూర్, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 23: బీజేపీ కొంపల్లి డివిజన్ మోర్చా కమిటీలను ఆదివారం నియమించారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పెద్దబుద్ధుల సతీష్ సాగర్ ఆధ్వర్యంలో ఏఎంఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నియామకాలు చేపట్టారు. కార్యక్రమానికి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. ఎస్. మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా వల్లపు తిరుపతి, యువమోర్చా అధ్యక్షుడిగా ఉప్పరి మహేందర్ సాగర్, గిరిజన మోర్చా అధ్యక్షుడిగా వినోద్‌కుమార్ నాయక్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా మహమ్మద్ మోహన్‌ను నియమించారు. నూతన కమిటీలను త్వరలో ఏర్పాటు చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సతీష్ సాగర్ సూచించారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ బీఎల్ఏ-1 శివాజీ రాజు మాట్లాడుతూ ఎస్ఐఆర్-2 ప్రక్రియలో ఓటర్లకు అవగాహన కల్పించి, అర్హులైన వారి ఓట్లు తొలగిపోకుండా చూడాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని డా. మల్లారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి రాజిరెడ్డి, ఓబీసీ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, గిరిజన మోర్చా అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, సరితరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు బిగ్ షాక్..

**- ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్,బీజేపీ నేతలు..**

**- ప్రతి కష్టంలో తోడుంటా,ప్రతి ఒక్కరికి అండగా ఉంటా...**

**- కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాలి..**



హుజురాబాద్ ఆగస్టు 23 (ది క్రైమ్ న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.అనంతరం వారు మాట్లాడుతూ ఒకవైపు సంక్షేమ పథకాలు,మరొకవైపు అభివృద్ధి రెండు సమపాళ్ళలో ప్రభుత్వం అందిస్తుందని,నియోజవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి ప్రజలకు ఇంచార్జి గా ప్రణవ్ బలంగా తీసుకువెళ్తున్నారని వారి ఆధ్వర్యంలో పని చేయడానికి ముందుకు వచ్చామని తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు చేరవేస్తామని,మరిన్ని నిధులు తీసుకొచ్చి హుజురాబాద్ అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు సదానందం,మండల అధ్యక్షుడు పరశురామ రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్,యాదవ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్,డివైసి సెక్రటరీ సజ్జు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాగర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దొగ్గల భాస్కర్,వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

**సొంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టడం పట్ల అభినందనలు**

**ఉస్మాన్ నగర్ బి మ్యాక్ సొసైటీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)రామచంద్రపురం : కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మానగర్ బి మ్యాక్ సొసైటీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి ఉమేష్ సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి మ్యాక్ సొసైటీ కాలనీ ప్రజల సంక్షేమానికి అండగా ఉంటున్నామని తెలిపారు. తాగునీటి సమస్యను సైతం పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సొంత నిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేయడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీశైలం, శ్రీపాల్ రెడ్డి, సాగర్, కాలనీ ప్రెసిడెంట్ సంజీవ్ ప్రసాద్, మాధవరావు, ఏడుకొండలు, ప్రభాకర్ రెడ్డి, వాసుదేవరావు, శివ నారాయణ, గోవర్ధన్, సందీప్ రెడ్డి, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## "రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు" పనులు

# అభివృద్ధికి కొత్త బాటలు

**నాణ్యతతో పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది.**

**మహేశ్వరం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి వెల్లడి.**



మహేశ్వరం ఆగస్టు 23, (ది క్రైమ్ న్యూస్) : ఫ్యూచర్ సిటీ గ్రీన్‌ఫీల్డ్ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని రాచలూరు నుండి మీర్ ఖాన్ పేట్ వరకు నిర్మించ తలపెట్టిన 300 ఫీట్ల రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పనులను కేఎల్ఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయాచోట్ల పనులను పరిశీలించి స్థానిక నేతలతో మాట్లాడి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులు అభివృద్ధికి కొత్త బాటలని పేర్కొన్నారు ఫ్యూచర్ సిటీ ప్రాంత అభివృద్ధిలో రహదారుల నిర్మాణం అత్యంత కీలకమైనదని.. ముఖ్యంగా రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు పూర్తయితే ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, రియల్ ఎస్టేట్ మరియు వ్యాపార కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుందన్నారు.ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన బడ్జెట్‌ను సమర్థవంతంగా కేటాయించి, నిధులను దశలవారీగా విడుదల చేసి, పనులను వేగవంతం చేస్తుందన్నారు. పనులు ఆలస్యం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు అంటే కేవలం ఒక రహదారి కాదని ఇది భవిష్యత్ తరాలకు మౌలిక వసతుల బాటన్నారు. గ్రామాలు, పట్టణాలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, వ్యాపార కేంద్రాలను అనుసంధానం చేసే ఈ రహదారి ప్రాంత ఆర్థిక ప్రగతికి ఒక ప్రధాన వేదికగా నిలుస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం అవసరమైన బడ్జెట్‌ను కేటాయించి, భూసేకరణ, అనుమతులు, టెండర్లు వంటి ప్రక్రియలను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో నాణ్యతతో పనులను పూర్తి చేయాడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.అభివృద్ధి అంటే మాటలు కాదు...ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతులు కల్పించడమే నిజమైన అభివృద్ధి అన్నారు .రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు త్వరగా పూర్తయితే భవిష్యత్తు మరింత వేగంగా ముందుకు సాగుతుందన్నారు.

### గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం పనుల బడ్జెట్

రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 4030 కోట్లు కేటాయిచ్చిందని.. ఇందులో మొదటి దశ 19.2 కిలోమీటర్లు రాచలూరు నుండి మీర్ ఖాన్ పేట్ వరకు రూ. 1665 కోట్లు, రెండో దశ పనులు మీరు ఖాన్ పేట్ నుంచి ఆమనగల్ వరకు 22.3 కిలోమీటర్లకు రూ. 2365 కోట్లు కేటాయించినట్లు కేఎల్ఆర్ వెల్లడించారు.ప్రతి ఒక్క రైతు సమస్యలు తెలుసుకొని అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. రైతులు అధికారులు తో సమన్వయం చేసుకొని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పనులు సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం విషయంలో రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు కేఎల్ఆర్.

## జమ్మికుంటలో అరుదైన హైడాటిడ్ సిస్ట్ శస్త్రచికిత్స విజయవంతం..



జమ్మికుంట ఆగస్టు 23 (ది క్రైమ్ న్యూస్) : జమ్మికుంట పట్టణంలో అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్సను ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో జనరల్ సర్జన్ డాక్టర్ మహిపాల్ విజయవంతంగా నిర్వహించారు.సిరిసేడు గ్రామానికి చెందిన 70 ఏళ్ల రైతు 16 సంవత్సరాల క్రితం హనుమకొండలోని ప్రముఖ ఆసుపత్రిలో కాలేయంలోని హైడాటిడ్ సిస్ట్‌ల తొలగింపునకు లాపరోటమీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే ప్రస్తుతం ఆయనకు కాలేయంతో పాటు పొత్తికడుపులోని పెరిటోనియం ప్రాంతానికి కూడా హైడాటిడ్ వ్యాధి విస్తరించింది. ఆపరేషన్ చేయడానికి దాదాపు 8 ఆసుపత్రులు నిరాకరించడంతో, రోగి కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రులను సంప్రదించిన అనంతరం చివరకు జమ్మికుంటలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆశ్రయించారు. రోగిని పరీక్షించిన డాక్టర్ మహిపాల్, కాలేయంలో సుమారు 12 హైడాటిడ్ పరాన్నజీవి తిత్తులు ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ ద్వారా శస్త్రచికిత్స చేయాలని రోగి బంధువులకు వివరించారు. శస్త్రచికిత్స సమయంలో కాలేయం మరియు పొత్తికడుపు ప్రాంతంలో ఉన్న హైడాటిడ్ తిత్తులను, వాటి గోడలను జాగ్రత్తగా తొలగించారు. తిత్తుల్లోని పరాన్నజీవులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేకమైన స్కోలిసైడల్ ఏజెంట్ ఉపయోగించారు. క్లిష్టమైన పరిస్థితుల్లో డాక్టర్ మహిపాల్ తన అనుభవాన్ని ఉపయోగించి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. అరుదైన మరియు సాధారణంగా అధిక వ్యయంతో కూడుకున్న ఈ శస్త్రచికిత్సను అతి తక్కువ ఖర్చుతో విజయవంతంగా నిర్వహించడంపై రోగి కుటుంబ సభ్యులు డాక్టర్ మహిపాల్ మరియు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్లిష్టమైన మరియు అరుదైన శస్త్రచికిత్సలను అనుభవజ్ఞులైన వైద్యుల ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

## విద్యార్థులకు ఈనెల 25న క్రీడా పోటీలు



రామగిరి,ఆగస్టు 23(ది క్రైమ్ న్యూస్) : కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో ఈనెల 25 వ తేదీన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) మండల స్థాయి కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ తెలియజేశారు. అండర్. 14 ఒ 17 సంవత్సరాల బాయ్స్ ఒ గర్ల్స్ కమాన్ పూర్ మండలంలోని ప్రభుత్వ ఆమోదిత , ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు 2026-27 ఎస్ జి ఎఫ్ ఐ ఫారం పై ప్రధానోపాధ్యాయుల సంతకం తప్పనిసరిగా తీసుకొని హాజరు కావాలన్నారు .,వివరాలకు 177025 43976, 918919942159 సంప్రదించాలని కోరారు.

## శ్రీ ఆది వరహాస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం

**జయంతి ఉత్సవాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లా మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి**



రామగిరి, ఆగస్టు 23(ది క్రైమ్ న్యూస్):- శ్రీ ఆది వరహాస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లా మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేకం చేశారు. ఆయన వెంట మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యల సతీష్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, నాయకులు జంగిపల్లి అజయ్, బర్ల సది, పెద్దపల్లి శ్యామ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

మానకొండూర్, ఆగస్టు23(ది క్రైమ్ న్యూస్):కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంకిత్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. అంకిత్ ఆసుపత్రి ఎండి కవంపల్లి అనురాధ, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ....క్యాన్సర్ బాధితుల పరిస్థితి విషమించక ముందే బాధితుల దగ్గరికి వైద్యులే వెళ్లాలన్న ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం మేరకు ఎవరైతే చికిత్స పొందలేనోళ్లు ఉన్నారో వారికి అందుబాటులో ఉండాలన్న ఆలోచనతో నేడు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వీలైనంత తొందరగా క్యాన్సర్ ను గుర్తించి వ్యాధిని నయం చేసేందుకు వీలుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యాన్ని ప్రభుత్వం ప్రతి నెల ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.డిసిసి ఉపాధ్యక్షులు నందగిరి రవీందర్ చారి,ముస్కు ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్లు మర్రి ఓదెలు యాదవ్,పులి కృష్ణ, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,నాగిశెట్టి రాజయ్య, వైస్ చైర్మన్ వరహాల చారి, సర్పంచ్లు బుర్ర శ్రీధర్ గౌడ్,కనవేణి శ్రీనివాస్, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,బందెల మహేందర్,గుడాల మహేందర్,దాసరి శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ అమ్ముల శ్రీనివాస్ యాదవ్, కనకం కుమార్,డాక్టర్ శమాషం రామకృష్ణ,దూలం దేవేంద్ర -వీరస్వామి గౌడ్, గొల్లెన కొంరయ్య,బొలబత్తుల అంజయ్య,కానిగంటి రమేష్,ఎల్కపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక






# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

**ప్రపంచ నీటి వారోత్సవాల సందర్భంగా...**

**ప్రతి సంవత్సరం ఆగస్టు 23 నుండి సెప్టెంబర్ 1 వరకు ప్రపంచ నీటి వారోత్సవాలు**

**నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు.**

ఎడిటోరియల్

నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించిన పుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురు తున్నది.

జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది.

నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్ల నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీల్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం.

మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే.

నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృధా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం.

ఈ పరిస్తితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ (కెమికల్ బాత్), వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్తితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిసారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు.

భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. భారత చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించుకోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి.

భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృధా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి.

నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృధాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## విద్యకు మార్కులు మాత్రమే కాదు..

# విలువలు కూడా అవసరం

**సాంకేతికత, సంపద పెరుగుతున్నా.. కుటుంబ అనుబంధాలు, మానవీయ విలువలు తగ్గకూడదు**

**సమాజ మార్పుకు ముందుగా మనలో మార్పు రావాలి**

**మనిషి జీవితంలో విద్య అనేది కేవలం మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలు, హోదాలు సంపాదించేందుకు ఉపయోగపడే సాధనం కాదు. విద్య మనిషిలో జ్ఞానంతో పాటు సంస్కారం, బాధ్యత, నైతికత, మానవత్వం, సామాజిక స్పృహను పెంపొందించాలి. అయితే ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక అభివృద్ధి వేగంగా పెరుగుతున్న కొద్దీ మానవీయ విలువలు, కుటుంబ అనుబంధాలు, బాధ్యత, నైతికత వంటి అంశాలు బలహీన పడుతున్నాయనే ఆందోళన కలుగుతోంది.**



### విద్య లక్ష్యం.. వ్యక్తిత్వ వికాసం:

విద్యార్థి మంచి మార్కులు సాధించడం ఎంత ముఖ్యమో, మంచి వ్యక్తిగా ఎదగడం అంతకంటే ముఖ్యమైన విషయం. పోటీ ప్రపంచంలో మార్కులు, ర్యాంకులు, ఉద్యోగ అవకాశాలకు ప్రాధాన్యం పెరిగింది. కానీ విద్యార్థిలో సహనం, క్రమశిక్షణ, బాధ్యత, నిజాయితీ, ఇతరుల పట్ల గౌరవం, మానవత్వం వంటి విలువలు పెంపొందకపోతే ఆ విద్య సమాజానికి ఎంతవరకు ఉపయోగపడుతుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది.

విద్య అనేది కేవలం జీవనోపాధి కోసం కాకుండా జీవితాన్ని సార్థకం చేసుకునే మార్గాన్ని చూపించే సాధనం కావాలి.

### సాంకేతికతతో మారుతున్న జీవన విధానం:

సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, సీరియళ్లు, డిజిటల్ వినోదం మనిషి జీవన విధానాన్ని గణనీయంగా మార్చాయి. సాంకేతికత వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ, దాని వినియోగంలో విచక్షణ, బాధ్యత అవసరం.

వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో సామాజిక బాధ్యతలు, కుటుంబ విలువలు, హద్దులను విస్మరించే ధోరణి పెరగడం ఆందోళన కలిగించే అంశం. అందుకే సాంకేతికతను తప్పుపట్టడం కంటే దానిని బాధ్యతాయుతంగా వినియోగించే సంస్కారాన్ని పెంపొందించాలి.

### విద్యార్థులకు మార్కులతో పాటు సంస్కారం అవసరం:

విద్యార్థి కేంద్రిత విద్యా విధానం అవసరమే. అయితే విద్యార్థులకు మార్కులు, ర్యాంకులు, ఉద్యోగ అవకాశాలతో పాటు నైతికత, సహనం, బాధ్యత, మానవత్వం నేర్పించడం కూడా అంతే అవసరం.

ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు. బోధనతో పాటు అనేక బోధనేతర బాధ్యతలు పెరగడం వల్ల వారి ప్రధాన బోధనా బాధ్యతలపై ప్రభావం పడే అవకాశం ఉంది. కాబట్టి ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని తగ్గించి, వారి బోధనా పాత్రకు తగిన గౌరవం కల్పించాలి.

### సులభ సంపాదన.. విలువలపై ప్రభావం:

నేటి సమాజంలో సులభంగా సంపాదించాలనే ఆలోచన కూడా విలువలపై ప్రభావం చూపుతోంది. రియల్ ఎస్టేట్ విస్తరణ, రాజకీయ ప్రభావం, పరిచయాలు, అధికారం వంటి అంశాలను ఉపయోగించుకుని త్వరగా సంపాదించాలనే ధోరణి పెరిగితే కష్టపడి పనిచేయడం, నిజాయితీగా జీవించడం వంటి విలువలు బలహీనపడే ప్రమాదం ఉంది.

సంపద సంపాదించడం తప్పు కాదు. అయితే సంపాదించే మార్గం న్యాయబద్ధమైనదా? సమాజానికి హాని కలిగిస్తున్నామా? అనే ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి.

### కుటుంబ అనుబంధాలకు సమయం కేటాయించాలి:

పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు ఆర్థికంగా ఎదగడానికి ప్రయత్నిస్తున్నారు. అది అవసరమే. కానీ ఆ క్రమంలో పిల్లలకు అవసరమైన సమయం, ఆప్యాయత, మార్గదర్శకత్వం తగ్గిపోకూడదు.

ఖరీదైన వస్తువులు, సౌకర్యాలు పిల్లలకు ఇవ్వడం మాత్రమే తల్లిదండ్రుల బాధ్యత కాదు. వారితో మాట్లాడటం, వారి సమస్యలను వినడం, వారి భావాలను అర్థం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం.

సంపద కుటుంబానికి సౌకర్యాన్ని ఇవ్వవచ్చు.. కానీ ఆప్యాయతే కుటుంబాన్ని కలిపి ఉంచుతుంది.

### తాతయ్యలు, అమ్మమ్మల అనుభవాలు...విలువైన పాఠాలు:

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో తాతయ్యలు, అమ్మమ్మలు పిల్లల పెంపకంలో కీలక పాత్ర పోషించేవారు. తమ జీవిత అనుభవాల ద్వారా పిల్లలకు కష్టం, సహనం, బాధ్యత, సంబంధాల విలువలను నేర్పించేవారు.

కుటుంబాల్లో వృద్ధుల పాత్ర తగ్గిపోతున్న కొద్దీ తరాల మధ్య అనుభవాల బదిలీ కూడా తగ్గుతోంది. పెద్దల అనుభవాలను పిల్లలకు పరిచయం చేయడం ద్వారా జీవితంలో ఎన్నో విషయాలను సహజంగా నేర్పించవచ్చు.

### ఆధ్యాత్మికత.. ఆచరణలో కనిపించాలి:

ఆధ్యాత్మికత మనిషిని సన్మార్గంలో నడిపించే శక్తిగా నిలవగలదు. అయితే అది కేవలం ఆచారాలు, పూజలు, కార్యక్రమాలు, వేడుకలకు మాత్రమే పరిమితం కాకూడదు.

నిజాయితీ, సత్యం, న్యాయం, ప్రేమ, దయ, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి లక్షణాలు మన ప్రవర్తనలో కనిపించినప్పుడే ఆధ్యాత్మికతకు నిజమైన అర్థం ఉంటుంది.

### ముందుగా మనలోనే మార్పు రావాలి:

"సమాజం మారాలి" అని చెప్పడం చాలా సులభం. కానీ సమాజం అనేది మనకు వెలుపల ఉన్న వ్యవస్థ కాదు. కుటుంబాలు, వ్యక్తులు, పాఠశాలలు, సంస్థలు, మన ప్రవర్తనలు, మన నిర్ణయాల సమాహారమే సమాజం.

అందుకే సమాజంలో మార్పు రావాలంటే ముందుగా మన ఆలోచనల్లో, మన ప్రవర్తనలో, మన కుటుంబాల్లో మార్పు రావాలి.

తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించాలి. వారితో మాట్లాడాలి. వారి భావాలను అర్థం చేసుకోవాలి. మంచి పుస్తకాలు చదివే అలవాటు పెంచాలి. కుటుంబ పెద్దల అనుభవాలను వారికి పరిచయం చేయాలి. నైతిక విలువలను కేవలం బోధించడం కాకుండా తల్లిదండ్రులే ఆచరణలో చూపించాలి.

### విలువలతో కూడిన విద్యే సమాజానికి పునాది:

తల్లిదండ్రులు తమ బాధ్యతను గుర్తిస్తే.. ఉపాధ్యాయులు తమ విలువను తిరిగి పొందితే.. కుటుంబ పెద్దలకు గౌరవం పెరిగితే.. పిల్లలకు విలువలతో కూడిన విద్య అందితే.. సమాజంలో క్రమంగా తగ్గిపోతున్న మానవీయ విలువలను తిరిగి నిర్మించవచ్చు.

విద్యార్థి భవిష్యత్తులో ఎంత సంపాదిస్తాడన్నదే కాదు.. ఎలాంటి వ్యక్తిగా ఎదుగుతాడు? సమాజానికి ఎంత ఉపయోగపడతాడు? ఇతరుల పట్ల ఎంత బాధ్యతగా ఉంటాడు? అన్నది కూడా విద్య యొక్క విజయాన్ని నిర్ణయించాలి.

### సంపద సౌకర్యాన్నిస్తుంది.. సంస్కారం జీవితానికి అర్థాన్నిస్తుంది:

మనిషి సంపాదించిన సంపద జీవితాన్ని సౌకర్యవంతం చేయగలదు. కానీ సంస్కారం, ప్రేమ, నైతికత, మానవత్వం, ఆధ్యాత్మికత మాత్రమే జీవితాన్ని అర్థవంతం చేయగలవు.

కాబట్టి విద్యను మార్కులకే పరిమితం చేయకుండా విలువలతో అనుసంధానం చేయాలి. పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడంతో పాటు మంచి సమాజాన్ని నిర్మించే బాధ్యతను కూడా మనం గుర్తించాలి.


"మనమే సమాజం.. మన మార్పుతోనే సమాజ మార్పు ప్రారంభమవుతుంది."

ఈ ఆలోచనతో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి ముందుకు సాగినప్పుడే విద్యకు నిజమైన అర్థం చేకూరుతుంది. మార్కులు విద్యార్థికి విజయాన్ని అందించవచ్చు.. కానీ విలువలే అతనికి మంచి మనిషిగా గుర్తింపును అందిస్తాయి.



**- డాక్టర్ పరుశురాములు**
**సివిక్స్ అధ్యాపకులు**
**శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల, వలిగొండ**
**యాదాద్రి భువనగిరి జిల్లా**

# నిషా మాటున నాశనవుతున్న యువత



భూమ్మీదికి ఒక ప్రాణంగా వచ్చిన నీ ప్రయాణం. అమ్మానాన్నల ప్రేమతో మొదలైన నీ బాల్యం. కన్నవాళ్ళ కష్టంతో చదువు, సంధ్యలకు చేరువయ్యే యవ్వనం. చదువుతోపాటు సంస్కారం నేర్పిన సమాజాన్ని చూసిన నీ జ్ఞానం. తప్పటడుగులకు బలికాకుండా నిగ్రహించుకోవడం కావాలి నీ నైజం. నిన్ను నువ్వు మరిచిపోయే అలవాట్లకు బానిసవ్వకు నేస్తం. అది నీ బతుకును చిధ్రం చేయడం ఖాయం. మద్యం మత్తులో చేసిన ప్రతి పని అర్థం లేని కావడం తథ్యం. ఇది అనుక్షణం గుర్తియెరిగి నడుచుకో జీవితాంతం. నువ్వు కొంతకాలం కోరుకునే నిషా నీ భవిష్యత్తును నాశనం చేసి అదృశ్యమయ్యే వల.మత్తులో నీకు తెలియకుండా జరిగే అఘాయిత్యం నీ ప్రాణం ఉన్నంత వరకు శాపంగా వెంటాడం వాస్తవం. నీకు సంతోషాన్ని ఇచ్చే నిషా నిన్ను నాశనం చేసే దరిద్రపు దిశ. నిన్ను మైమరిపించే మత్తు నీ వ్యక్తిత్వాన్ని చిత్తు,చిత్తుగా ఓడించే కారుచిచ్చు. నిన్ను మైకంలోకి దించే మాదకద్రవ్యాలు నీ ప్రాణం పాలిట యమపాశలు.

కష్టపడి చదువుకున్న విషయ పరిజ్ఞానం మద్యం మత్తులో బుగ్గిపాలు చేసుకోకు నేటి యువతరం. నీ కర్తవ్యం నీకు తెలిసిన క్షణం ఏ చెడు అలవాటు నిన్ను ఆవహించడం అసాధ్యం.

మత్తుకు లొంగిన మనసుకు నిలకడలేని ఆలోచనలకు నెలువు. నిన్ను అదుపుతప్పేలా చేసే నిషా, కాలం గడిచే కొద్దీ అదే నీ జీవితానికి ఉరిశిక్ష. మంచి నడవడికతో కూడిన సావాసం నీకు ఉన్నతమైన అలవాట్లు నేర్పే కార్యక్షేత్రం. నమ్మిన వాళ్ల కలల సాధనకై శ్రమించూ అనవసరమైన మత్తు మాటున ఆగమైపోకు యువ నేస్తం.



**వంశీకృష్ణ గౌడ్ బండి**
**రంగయ్యపల్లి, రేగొండ**
**జయశంకర్**
**భూపాలపల్లి జిల్లా**
**8688063096**

# (అ)జ్ఞాని నాన్న

అమ్మ నడక నేర్పిస్తే..
నాన్న నడత నూరి పోస్తాడు
అమ్మ లాలన తేటతెల్లం
నాన్న దీవెన గుంభనం !

అమ్మది అతి గారాబం
నాన్నది అతి గాంభీర్యం
గారానికి వైశాల్యం ఎక్కువ
గాంభీర్యానికి లోతు ఎక్కువ !

జీవితాన్ని మోస్తే గాని..
నాన్న పూర్తిగా అర్థం కాదు
జీవితాన్ని ఇస్తే గాని..
అమ్మ అసలే అర్థం కాదు !

మనిషికి బొజ్జ ముందు..
వెన్నెముక వెనకాల ఉంది
అమ్మ బొజ్జ నింపుతుంది
నాన్న వెన్నెముక అవుతాడు !

ప్రాధాన్యమే లేని పాత్ర నాన్న
తనను తాను పట్టించుకోని..
నాన్నను కవులు సహితం ..
దూరం పెట్టారు ఎందుకో !

అమ్మ ఓ అదృష్ట దేవత
నాన్న ఓ అవిశ్రాంత శ్రమ జీవి
ఇంట్లో కాంతిని పంచుతూ..
కరిగిపోయే కొవ్వొత్తి నాన్న !

దండలో అదృశ్య దారం
కుటుంబ రైలును కదిలించే..
మండుతున్న ఇంధనమై..
కృతజ్ఞత కోరని (అ)జ్ఞాని నాన్న !

నాన్నంటే రెండక్షరాలు కాదు..
పలకపై దిద్దిన తొలి అక్షరాలు
పిల్లల ఉజ్వల భవిష్యత్తు..
హామీ పత్రంపై చేవ్రాలు నాన్న !

తాను తడుస్తూ తన పిల్లలకు..
ఓ సురక్ష గొడుగు పట్టేది నాన్న
అన్నీ ఎరిగిన లోక జ్ఞానే కాదు..
అమాయక జీవి కూడా నాన్నే కదా !

**మధుపాళీ**
**9949700037**

# డిజిటల్ యుగంలోనూ బానిసత్వ దురాచారమా !

**(23 ఆగష్టు "అంతర్జాతీయ బానిసత్వ వ్యాపార స్మరణ, బానిసత్వ నిర్మూలన దినం" సందర్భంగా)**

మనిషిని మనిషిగా చూడడగలగడం మానవత్వం. మనిషిని జంతువు కన్న హీనంగా చూడడం రాక్షసత్వం. బానిసత్వ దురాచారం నేటికీ విశ్వాన్ని కుదిపేస్తున్నది. సాంకేతికతతో పాటు కాలానుగుణంగా బానిసత్వ రూపాలు మారుతున్నాయి. ప్రపంచ దేశాలు బానిసత్వాన్ని రద్దు చేసినప్పటికీ, ఈ రాక్షస దురాచారం కొనసాగుతూనే ఉన్నది. చట్టాల్లో లొసుగులు వెతికి పేదల శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యాల వికృత క్రీడ నిరాటకంగా సాగుతోంది. పేదల బతుకులు చీకట్లోనే గాల్లో కలుస్తున్నాయి. వారి జీవితాలను డిజిటల్ వెలుగులు తాకడం లేదు. నేడు వెట్టిచీకిరీ కొంత వరకు తగ్గినా, ఇటుక బట్టీల్లో మాడుతున్న బానిస బాలలు ఎందరో. కడు పేదరికమే వారికి శాపంగా మారుతున్నది. యాజమాన్యాలకు పేదరికం ఓ వికృత అవకాశంగా కనిపిస్తున్నది.

**అంతర్జాతీయ బానిసత్వ స్మరణ, నిర్మూలన దినం-2026:**

శారీరక మానసిక స్వేచ్ఛకు దూరంగా యజమాని బెదిరింపులకు భయపడి గొడ్డు కన్న హీనంగా చాకిరీ చేస్తూ, అర్థాకలితో గడుపుతూ, పిల్లల్ని సహితం చాకిరీ దురాచార విషవలయంలోకి దించుతూ, పశువుల కన్న హీనంగా బతుకులు గడపడాన్ని బానిసత్వం లేదా వెట్టిచాకిరీ అని ప్రపంచ బానిసత్వ సూచిక నిర్వచిస్తున్నది. ఒకరి శ్రమ ఫలితాన్ని నిర్దాక్షిణ్యంగా మరొకరు అనుభవించడమే బానిసత్వం. ఇలాంటి హేయమైన బానిసత్వ దురాచారాన్ని నిర్మూలింం, భానిస నరక కూపంలో మగ్గుతున్న పేదలను బయటకు లాగడం, బానిసత్వ చట్టాలను కచ్చితంగా అమలు చేయడం లాంటి అంశాలను చర్చించడానికి 1998 నుంచి ప్రతి ఏట 23 ఆగష్టు రోజున "అంతర్జాతీయ బానిసత్వ స్మరణ, నిర్మూలన దినం" పాటించనట ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ బానిసత్వ స్మరణ, నిర్మూలన దినం ఇతివృత్తంగా గతాన్ని గుర్తించడం, వర్తమానాన్ని సవరించడం, భవిష్యత్తులో గౌరవం, న్యాయాలను అందించడం లాంటి అంశాలను తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. 23 ఆగష్టు 1791 రోజున హైతీ నగరంలో జరిగిన బానిసత్వ వ్యతిరేక నిరసనకు గుర్తుగా ఈ దినం పాటించుటకు ఐరాస తీర్మానించడం హర్షదాయకం.

**భారత్‌లో బానిసత్వ దురాచారం:**

ప్రపంచవ్యాప్తంగా 4.58 కోట్ల పేదలు బానిసలుగా బతుకులు ఈడుస్తున్నారు. వీరిలో అధిక శాతం, అనగా 1.80 కోట్ల మంది బానినలు భారతంలోనే ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి తోడుగా భారత్‌లో దాదాపు 27 కోట్ల ప్రజలు పేదరికం కోరల్లో చిక్కి ఆకలి కేకలతో కాలం గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 25 మిలియన్ల నిర్బంధ కార్మికులు, 16 మిలియన్ల గృహ చాకిరీ చేస్తున్న ప్రజలు, 4.8 మిలియన్ల లైంగిక దోపిడీదారులు, 15 మిలియన్ల బలవంతపు పెళ్ళిళ్ళు చేసుకన్న వారు ఉన్నట్లు అంచనా. అవిద్య, నిరక్షరాస్యత, అధిక జనాభా, పేదరికం లాంటి సవాళ్లు ఎదుర్కొంటున్న భారత్ నేడు ప్రపంచ బానిసత్వ కేంద్రంగా నిలవడం విచారకరం. సాంప్రదాయ బానిసత్వం తగ్గినప్పటికీ, ఆధునిక భానిసత్వ రూపాలు రెచ్చి పోతున్నాయి. ఇటుక బట్టీల్లో బాల్యం పొగసూరడం, గనుల్లో వెట్టిచాకిరీ వెర్రితలలు వేయడం, బలవంతపు వివాహాలు లేదా వ్యభిచార చీకటి క్రీడలు, మందు గుండు సామాగ్రి పరిశ్రమలు, దీపావళి బాణాసంచా తయారీ కేంద్రాలు, కొన్ని దేశాల్లో సాయుధ దళాల్లో కూడా బాలల్ని చేర్చుకోవడం, క్వారీలు, మిల్లులు, పట్టు పరిశ్రమ, అగ్గి పెట్టెల తయారీ, మానవ అక్రమ రవాణా, అప్పులతో జీవితాలను తాకట్టు పెట్టడం, భవన నిర్మాణ రంగం, మత్స్య పరిశ్రమ, ఇంట్లో అంట్లు తోమడం/బట్టలు ఉతకడం/గృహాన్ని శుభ్రం చేయడం/కాళ్లు పట్టడం/లైంగిక వేధింపులను గురి చేయడం, చిన్నారులను బిక్షాటన ఊబిలోకి దించడం, వ్యవసాయం లేదా వ్యవసాయ అనుబంధ రంగాలు లాంటివని మహిళలను లేదా బాలలను బానిసత్వ ఊబిలోకి నెట్టడం ఆధునిక బానిసత్వ రూపాలుగా తెర ముందటనే నడుస్తున్నాయి.

**ఆధునిక బానిసత్వ రూపాలు- వివిధ కారణాలు:**

బాల, అసంఘటిత కార్మికులుగా వెట్టిచాకిరీ వికృత క్రీడ కొనసాగడం బాధాకరం. ప్రపంచ బానిసల్లో దాదాపు 76 శాతం వరకు భారత్‌తో పాటు 10 పేదరిక దేశాల్లోనే ఉన్నట్లు తేల్చారు. ప్రపంచ స్థాయిలో అధిక బానిసలు ఉన్న దేశాల్లో ప్రథమ స్థానం, జానాభా–బానిసల నిష్పత్తిలో 4న స్థానంలో భారత్ ఉన్నది. ఆర్థిక అసమానతలు, పేదరికం, అవిద్య, జనాభా విస్ఫోటనం, నిరుద్యోగం లాంటివి బానిసత్వ దురాచారానికి ఆజ్యం పోస్తున్నాయి. వీటికి తోడుగా పిల్లల్ని కిడ్నాప్ చేయడం, పిల్లలను విక్రయించడం, కుల వ్యవస్థ లొసుగులు, రుణభారం, బాలికలను అక్రమ రవాణా చేసి వ్యభిచార వృత్తిలోకి తోయడం, ఉపాధి వలసలు, టచట్టం లొసుగులు కూడా బానిసత్వం కొనసాగడానికి కారణాలుగా నిలుస్తున్నాయి. యాజమాన్యాల శ్రమ దోపిడీ దురాలోచనలు, వ్యవస్థీకృత లోపాలు, ప్రభుత్వ వ్యవస్థలో చిత్తశుద్ధి లోపాలు, చట్టాల్లో బొక్కలు లెక్కించడం, చట్టాల పట్ల అవగాహనలేమి లాంటివి బానిసత్వాన్ని పెంచి పోషిస్తున్నాయి.

పేదలకు ఆర్థిక గొడుగులు పట్టడం, చట్టాల అమలులో కఠినత్వం ప్రదర్శించడం, చట్టాల పట్ల బాధితులకు అవగాహన కల్పించడం, కనీస వేతన చట్టాలను అమలు చేయడం, వెట్టినా రుణాలను రద్దు చేయడం, వెట్టి విముక్తులకు ఆసరాగా నిలవడం, బాలలకు విద్య అందించడం, వైద్య సౌకర్యాలను కల్పించడం లాంటివి నిరంతరం కొనసాగాలి. అర్హులైన నిరు పేదలకు కూడు, గూడు, గుడ్డ లాంటి కనీస అవసరాలను తీర్చడం ప్రభుత్వాల కర్తవ్యం. మనిషిని మనిషిగా చూడగలిగే సమసమాజ స్థాపన జరగాలని, మానవత్వ కత్తితో బానిసత్వ చీడపీడలను నరికేద్దాం. బానిసత్వం లేని భారతాన్ని నిర్మించుకుందాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**09949700037**

# లంగ్స్, గుండెపై స్వైన్ ఫ్లూ పంజా





దేశవ్యాప్తంగా మరోసారి స్వైన్ ఫ్లూ కలకలం సృష్టిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీతో పాటు పలు ప్రాంతాల్లో వేలల్లో కేసులు నమోదయ్యాయి. దీంతో, స్వైన్ ఫ్లూని లైట్ తీసుకోకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఊపిరితిత్తులు, గుండెపై దీని ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందో డాక్టర్ మాటల్లో తెలుసుకుందాం. చాలామంది "ఫ్లూ" అంటే కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, వేడి టీ తాగి, జలుబు తగ్గితే సరిపోయే సాధారణ సమస్య అని అనుకుంటారు. "కానీ ఒక పల్మనాలజిస్ట్‌గా (ఊపిరితిత్తుల నిపుణుడిగా), నేను ఇన్‌ఫ్లుయెంజాలో ముఖ్యంగా ఎ1చీ1 (స్వైన్ ఫ్లూ) లో మరో ప్రమాదకరమైన కోణాన్ని చూస్తుంటాను. చాలా మంది దీని నుంచి సులభంగా కోలుకున్నప్పటికీ, ఈ వైరస్ కేవలం సాధారణ జలుబు కాదు. ఇది ఊపిరితిత్తులు, గుండె రెండింటికీ తీవ్రమైన, ప్రాణాంతకమైన నష్టాన్ని కలిగించగల శక్తివంతమైన శ్వాసకోశ వైరస్.

**ప్రాథమిక లక్ష్యం:**
స్వైన్ ఫ్లూ ఊపిరితిత్తులపై ఎలా దాడి చేస్తుంది? శ్వాసకోశ వైరస్ అయినందున, ఎ1చీ1 మన శ్వాసనాళాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. కాబట్టి ఊపిరితిత్తులే దీనికి ప్రధాన కేంద్రం.


**సాధారణ దశ:** వైరస్ ఎగువ శ్వాసనాళాలకే పరిమితమైనప్పుడు గొంతు నొప్పి, దగ్గు వంటివి వస్తాయి.

**తీవ్రమైన దశ:** వైరస్ ఊపిరితిత్తుల లోపలి భాగాలకు (దిగువ శ్వాసకోశ వ్యవస్థ) చేరినప్పుడు పరిస్థితి వేగంగా విషమిస్తుంది.

మన ఊపిరితిత్తుల్లో ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్ మార్పిడి జరిగే సున్నితమైన గాలి సంచుల కణాలపై ఈ వైరస్ నేరుగా దాడి చేస్తుంది. దీనివల్ల శరీరం తీవ్రమైన రోగనిరోధక ప్రతిస్పందనను చూపుతుంది. వైరస్‌తో పోరాడే క్రమంలో ఊపిరితిత్తుల్లో వాపు ద్రవాలు చేరడం మొదలవుతాయి.

దీనివల్ల వచ్చే తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలు వైరల్ న్యుమోనియా సాధారణ బ్యాక్టీరియల్ న్యుమోనియా ఊపిరితిత్తుల్లోని ఒక భాగానికే పరిమితం కావచ్చు. కానీ ఎ1చీ1 వైరల్ న్యుమోనియా రెండు ఊపిరితిత్తులకూ వేగంగా వ్యాపించి, తీవ్రమైన వాపును కలిగించి శ్వాస తీసుకోవడం కష్టతరం చేస్తుంది. ద్వితీయ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు: ఈ వైరస్ ఊపిరితిత్తుల సహజ రక్షణ వ్యవస్థను బలహీనపరుస్తుంది. దీనివల్ల స్ట్రెప్టోకోకస్, స్టెఫిలోకోకస్ వంటి బాక్టీరియాలు సులభంగా దాడి చేసి, రెండోసారి మరింత తీవ్రమైన న్యుమోనియాకు దారితీస్తాయి.

**అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ :** ఇది అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి. ఊపిరితిత్తుల్లోని గాలి సంచుల్లో ఇన్ఫ్లమేటరీ ద్రవాలు నిండి పోతాయి.



ఊపిరితిత్తులు బిగుతుగా మారి, రక్తంలోకి ఆక్సిజన్‌ను చేర్చలేవు. ఈ దశలో రోగి ప్రాణాలను కాపాడటానికి 'మెకానికల్ వెంటిలేటర్' తప్పనిసరి అవుతుంది.

**గుండెపై స్వైన్ ఫ్లూ ప్రభావం**
ఊపిరితిత్తులు, గుండె ఒకదానితో ఒకటి అనుసంధానమై పనిచేసే అవయవాలు. ఒకదానికి సమస్య వస్తే మరొకటి ప్రభావితమవుతుంది. స్వైన్ ఫ్లూ రెండు మార్గాల్లో గుండెపై భారాన్ని పెంచుతుంది:

**తీవ్రమైన అంతర్గత వాపు**
వైరస్ నేరుగా గుండెపై ప్రభావం చూపడం. వైరస్‌తో పోరాడే సమయంలో శరీరం 'సైటోకైన్స్' అనే ప్రోటీన్లను అధికంగా విడుదల చేస్తుంది. ఈ "సైటోకైన్ స్టార్మ్" గుండె పనితీరును అస్తవ్యస్తం చేస్తుంది. కొన్నిసార్లు వైరస్ నేరుగా గుండె కణజాలంపై దాడి చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి.

**దీనివల్ల వచ్చే గుండె సంబంధిత సమస్యలు**
మయోకార్డిటిస్, పెరికార్డిటిస్: గుండె కండరాలకు (మయోకార్డిటిస్) లేదా గుండె చుట్టూ ఉండే పొరకు (పెరికార్డిటిస్) వాపు రావడం. దీనివల్ల గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గి, ఛాతీలో తీవ్రమైన నొప్పి వస్తుంది. గుండె లయ తప్పడం: శరీరంలో వాపు, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గడం వల్ల గుండె విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని, గుండె కొట్టుకునే వేగం అసాధారణంగా మారుతుంది.

**గుండెపోటు:** రక్తనాళాల్లో ఇప్పటికే పూడికలు ఉన్నవారిలో, ఈ ఇన్ఫెక్షన్ తెచ్చే ఒత్తిడి వల్ల ఆ పూడికలు చిట్లిపోయి ఆకస్మిక గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. క్రానిక్ హార్ట్ ఫెయిల్యూర్ తీవ్రమవడం: ఇప్పటికే గుండె బలహీనంగా ఉన్నవారు, ఇన్ఫెక్షన్ సమయంలో శరీరానికి అవసరమైన భారీ ఆక్సిజన్ డిమాండ్‌ను తట్టుకోలేక హార్ట్ ఫెయిల్యూర్‌కు గురవుతారు.

**గమనించాల్సిన ప్రమాదకర సంకేతాలు**
ఆరోగ్యంగా ఉన్నవారిలో తగిన విశ్రాంతి, ఒసెల్టామివిర్ వంటి యాంటీవైరల్ మందులతో స్వైన్ ఫ్లూ తగ్గుతుంది. కానీ గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, ఆస్తమా, సీవోపీడీ లేదా గుండె జబ్బులు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.

కింద లక్షణాలు కనిపిస్తే వెంటనే ఎమర్జెన్సీ వైద్య సహాయం తీసుకోవాలి
శ్వాస సరిగ్గా అందకపోవడం లేదా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది
ఛాతీలో నిరంతర నొప్పి లేదా ఒత్తిడి
అకస్మాత్తుగా తల తిరగడం, గందరగోళం స్పృహ తప్పడం
పెదవులు లేదా ముఖం నీలంగా మారడం (రక్తంలో ఆక్సిజన్ పడిపోయిందనడానికి సంకేతం)
జ్వరం లేదా దగ్గు తగ్గి మళ్లీ అంతకంటే తీవ్రంగా తిరగబెట్టడం

స్వైన్ ఫ్లూ అనేది కేవలం సీజనల్ సమస్య మాత్రమే కాదు. ఇది మన కీలక అవయవాలను ఎంతగా ఒత్తిడికి గురిచేస్తుందో తెలిపే హెచ్చరిక. నివారణే అత్యుత్తమ మార్గం. ప్రతి ఏటా ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా తీవ్రమైన ఎన్1హెచ్1 సమస్యల నుండి రక్షణ పొందవచ్చు. లక్షణాలను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాలను కాపాడుకోవచ్చు.


## పొట్టలో గ్యాస్ చిక్కుకుపోవడం వల్ల

# గుండెల్లో నొప్పిలా అనిపిస్తోందా?

తగ్గేందుకు డాక్టర్ చెప్పిన సులభమైన చిట్కాలు! కడుపులో గ్యాస్ చిక్కుకుపోవడం వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. చాలా మందికి గుండెల్లో నొప్పిలా అనిపిస్తుంది. గ్యాస్ పేగు గోడలను సాగదీయడం వల్ల పొట్టలో పదునైన నొప్పి, మెలి పెట్టినట్లు లేదా గుచ్చినట్లు అనిపిస్తుంది. అసలు గ్యాస్ కడుపులో ఎందుకు చిక్కుకుపోతుంది, డాక్టర్‌ని ఎప్పుడు కలవాలి అన్న పూర్తి వివరాల్ని తెలుసుకుందాం. ఈ రోజుల్లో చాలా మంది జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్ సమస్యతో సఫర్ అవుతున్నారు.

సాధారణంగా జీర్ణక్రియలో భాగంగా మన శరీరంలో గ్యాస్ ఏర్పడుతుంది. ఇది తేన్పుల ద్వారా పైకి లేదా అపానవాయువు (ఖ్రుతీఅఅస్త్ర) ద్వారా కిందకు బయటకు వెళ్లిపోతుంది. కానీ కొన్నిసార్లు ఈ గ్యాస్ పేగుల మలుపుల వద్ద లేదా పొట్టలో ఇరుక్కుపోయి బయటకు రాలేకపోతుంది. దాన్నే "ట్రాప్డ్ గ్యాస్" అంటారు. కడుపు లేదా పేగుల్లో గ్యాస్ పేరుకుపోయినప్పుడు, అది జీర్ణవ్యవస్థ గోడలను సాగదీస్తుంది. పేగుల్లో ఉండే సున్నితమైన నరాల మీద ఈ ఒత్తిడి పడటం వల్ల తీవ్రమైన, మెలిపెట్టినట్లు లేదా గుచ్చినట్లు ఉండే నొప్పి వస్తుంది. కొన్నిసార్లు ఈ నొప్పి ఛాతీ, వీపు లేదా పక్కటెముకల భాగంలో కూడా ఉన్నట్లు అనిపిస్తుంది. ఆహారం లేదా పానీయాలు తీసుకునేటప్పుడు గాలిని మింగేయడం
చాలా వేగంగా తినడం.
సోడాలు, కార్బొనేటెడ్/కూల్ డ్రింక్స్ తాగడం.
గ్యాస్‌ను ఉత్పత్తి చేసే ఆహారాలు తీసుకోవడం.
పేగుల్లోని బ్యాక్టీరియా జీర్ణం కాని పిండి పదార్థాల్ని (ఝుతీఎశీట్ఠఎంతీఖ్వం) విచ్ఛిన్నం చేసినప్పుడు గ్యాస్ ఎక్కువగా విడుదలవడం.


**నొప్పి ఎందుకు అంత తీవ్రంగా అనిపిస్తుంది?**
మన పేగులు సాగదీతకు చాలా సున్నితంగా ప్రతిస్పందిస్తాయి. పేగుల మలుపుల (ఎవఅఎం)




వద్ద గ్యాస్ చిక్కుకుపోయి ముందుకు సాగలేనప్పుడు తాత్కాలిక ఒత్తిడి, పొట్ట ఉబ్బరం తీవ్రమవుతాయి. దీనివల్ల తేన్పులు, అపానవాయువు (గ్యాస్ పోవడం), కడుపు నిండిన భావన లేదా కడుపులో గుడగుడ శబ్దాలు రావడం జరుగుతాయి. అంతేకాకుండా మలబద్ధకం, లాక్టోస్ ఇంటాలరెన్స్ (పాలు పడకపోవడం), ఐబీఎస్ (×దీూ – ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్) వంటి సమస్యలు ఉన్నవారిలో ఈ గ్యాస్ బాధ మరింత ఎక్కువగా ఉంటుంది.
ఉపశమనం కోసం పాటించాల్సిన చిట్కాలు
ఉపశమనం కోసం పాటించాల్సిన చిట్కాలు
?భోజనం తర్వాత కాసేపు నడవడం
రోజూ సరిపడా నీరు తాగడం.
ఆహారాన్ని నెమ్మదిగా, నమిలి తినడం.
గ్యాస్ కలిగించే ఆహారాలను గుర్తించి వాటికి దూరంగా ఉండటం.
ఒకేసారి ఎక్కువగా తినకుండా, తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు ఆహారం తీసుకోవడం.

**వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి?**
తీవ్రమైన కడుపు నొప్పిని ఎప్పుడూ సాధారణ గ్యాస్ సమస్యగానే భావించి నిర్లక్ష్యం చేయకూడదు. కింది లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సాయం తీసుకోవాలి. ఆకస్మికంగా లేదా భరించలేనంత తీవ్రమైన నొప్పి రావడం.
వరుసగా వాంతులు కావడం.
జ్వరం రావడం.
మలంలో రక్తం పడటం.
పొట్ట బాగా ఉబ్బి, గట్టిగా మారడం.
కారణం లేకుండా బరువు తగ్గడం.
ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది.
మలం లేదా గ్యాస్ అస్సలు బయటకు పోకపోవడం.
గ్యాస్ తగ్గించే ఇంటి చిట్కాలు
గ్యాస్ తగ్గించే ఇంటి చిట్కాలు
వాము, జీలకర్ర: కొద్దిగా వాము లేదా జీలకర్రను గోరువెచ్చని నీటిలో మరిగించి తాగితే గ్యాస్ త్వరగా తగ్గుతుంది.

**అల్లం టీ:** అల్లం జీర్ణక్రియను వేగవంతం చేసి, పేగుల ఒత్తిడిని తగ్గిస్తుంది.
పుదీనా : పుదీనా ఆకుల రసం పేగు కండరాలను రిలాక్స్ చేయడానికి సహాయపడుతుంది.
జీవనశైలి మార్పులు: (స్ట్రాతో పానీయాలు తాగడం, చూయింగ్ గమ్ నమలడం తగ్గించండి (వీటివల్ల గాలి ఎక్కువగా పొట్టలోకి వెళ్తుంది). రాత్రి భోజనం చేసిన వెంటనే పడుకోకుండా, కనీసం 2 గంటల వ్యవధి ఉండేలా చూసుకోండి. రోజూ క్రమం తప్పకుండా యోగా లేదా వ్యాయామం చేయడం వల్ల జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. ఉదాహరణకు: పవనముక్తాసనం వంటి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి.





క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

## ఈ వారం డివిడెండ్,

# బోనస్ ఇవ్వనున్న 67 స్టాక్స్

**అందులో పారస్ డిఫెన్స్, చీదీజ, ఎంసీఎక్స్ వంటి మల్టీబ్యాగర్లు!**




*స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు ఈ వారం పండగే. ఎందుకంటే ఓవైపు పలు కంపెనీలు పబ్లిక్ ఇష్యూలకు వస్తుండగా మరిన్ని కంపెనీలు కార్పొరేట్ యాక్షన్ ద్వారా ఇన్వెస్టర్లకు ఈజీ మనీ అందిస్తున్నాయి. ఈ వారం ఏకంగా 67 కంపెనీలు డివిడెండ్, బోనస్ ఇస్తున్నాయి. అలాగే కొన్ని కంపెనీలు స్టాక్ స్ప్లిట్ చేస్తున్నాయి. అందులో పారస్ డిఫెన్స్, ఎన్‌బీసీసీ, ఎంసీఎక్స్ వంటి దిగ్గజ మల్టీబ్యాగర్ స్టాక్స్ ఉన్నాయి. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.*

స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు ఈ వారం అత్యంత కీలకమైంది. పారస్ డిఫెన్స్, ఎన్‌బీసీసీ, ఎంసీఎక్స్ సహా దాదాపు 67 కంటే ఎక్కువ ప్రముఖ కంపెనీలు డివిడెండ్, బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్ కోసం ఎక్స్–డేట్ రికార్డ్ డేట్‌ను జరుపుకోనున్నాయి. మీ పోర్ట్ ఫోలియోలో కూడా ఈ షేర్లు ఉన్నాయో లేదో సరిచూసుకోవడానికి ప్రధాన కంపెనీల జాబితా, కార్పొరేట్ యాక్షన్ వివరాలు తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లకు అదనపు రాబడి అందించేందుకు కంపెనీలు డివిడెండ్లు ప్రకటించడంతో పాటు బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్ నిర్ణయాలను అమలు చేస్తుంటాయి. ఈ వారం ట్రేడింగ్‌లో ప్రధానంగా దృష్టి సారించాల్సిన కంపెనీలు ఇవే. పారస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాలజీ డిఫెన్స్ రంగంలో దూసుకుపోతోంది. ఈ కంపెనీ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లు, డివిడెండ్ ప్రకటించి ఈ వారం ఎక్స్ డేట్‌కు వస్తోంది. ఎన్‌బీసీసీ ఇండియా కంపెనీ ఒక నవరత్న పీఎస్ యూ సంస్థ. తన వాటాదారులకు తుది డివిడెండ్ అందించేందుకు రికార్డ్ డేట్ నిర్ణయించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ కమోడిటీ ట్రేడింగ్ దిగ్గజం ఎంసీఎక్స్ సైతం డివిడెండ్ చెల్లింపుల కోసం ఈ వారం ఎక్స్ – డేట్ నిర్ణయించింది. ఇతర ప్రధాన కంపెనీల్లో ఐటీ సిమెంట్స్, కోల్ ఇండియా సంబంధిత అనుబంధ సంస్థలు, పలు ఆటో, కెమికల్ రంగానికి చెందిన 60కి పైగా కార్పొరేట్ సంస్థలు ఉన్నాయి. సెన్కో గోల్డ్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, నేషనల్ అల్యూమినియం కంపెనీ, జిల్లెట్ ఇండియా, ఇంటర్నేషనల్ జెమోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ నేచర్ వింగ్స్ హాలిడేస్, ఏఎంజే ల్యాండ్ హోల్డింగ్స్, జీకే ఎనర్జీ, ఇండియా పెస్టిసైడ్స్, పుడంజీ పేపర్ ప్రొడక్ట్స్, టీడీ పవర్ సిస్టమ్స్, రాజ్ గర్ క్యాస్ట్రో డెరివేటివ్స్, మయాంక్ క్యాటిల్ ఫుడ్స్, అభిషేక్ ఇంటిగ్రేషన్స్ వంటివి బోనస్ షేర్లు, స్టాక్స్ స్ప్లిట్ చేస్తున్నాయి. రత్నవీర్ ప్రీసిషన్ ఇంజనీరింగ్ రైట్స్ ఇష్యూ జారీ చేస్తోంది.

## పోచమ్మ దేవాలయంలో

# వైభవంగా బోనాల పండుగ

**బేగంపేట బాలంరాయ్ అన్నానగర్‌లో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు**

హైదరాబాద్ బ్యూరో, ఆగష్టు 23 : బేగంపేట బాలంరాయ్ అన్నానగర్‌లోని పోచమ్మ దేవాలయంలో బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగానిర్వహించారు. బోనాల సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిఅమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక





పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను నెత్తిన ఎత్తుకుని అమ్మవారి సన్నిధికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక అలంకరణలు చేపట్టి, అమ్మవారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా భక్తులు, మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగను పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల భక్తిశ్రద్ధలు, సంప్రదాయ కార్యక్రమాలతో పోచమ్మ దేవాలయంలో బోనాల వేడుకలు వైభవంగా కొనసాగాయి.




## గూడ సెంట్రల్ గురుద్వారా సాహిబ్ శతాబ్ది

# వేడుకల్లో సెంటినరీ మారథాన్

**హైదరాబాద్ బ్యూరో, ఆగష్టు 23 :**
హైదరాబాద్‌లోని సెంట్రల్ గురు ద్వారా సాహిబ్, గోలిగూడ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సెంటినరీ మారథాన్ నిర్వహించారు. "రన్ ఫర్ ఫెయిత్, రన్ ఫర్ సేవా" నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 3కే, 5కే రన్‌తో పాటు ఫ్యామిలీ వాక్‌థాన్ నిర్వహించారు. హెచ్ఎండీఏ గ్రౌండ్స్, ఐమాక్స్ సమీపం నుంచి ప్రారంభమైన మారథాన్ పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ మీదుగా సాగి తిరిగి హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌కు చేరుకుంది. అన్ని వయసుల వారు పాల్గొన్న ఈ కార్యక్రమంలో 5,000 మందికి పైగా పాల్గొన్నారు. సీజీఎస్‌జీ ప్రబంధక్ కమిటీ చైర్మన్ ఎస్. రాజేందర్ సింగ్, అధ్యక్షుడు ఎస్. త్రిలోక్ సింగ్, కార్యదర్శి ఎస్. హర్వీందర్ సింగ్ పంధాత్, ఉపాధ్యక్షులు ఎస్. ఇందర్ పాల్ సింగ్, ఎస్. సురిందర్ పాల్ సింగ్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో విజేతలకు మెడల్స్ అందజేయగా, పాల్గొన్న ప్రతి వాకర్‌కు డిజిటల్ సర్టిఫికెట్లు అందించారు.



## బంగారం ధరల పరుగుకు బ్రేక్




బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి స్వల్ప ఊరట లభించింది. వరుసగా మూడు రోజుల పాటు భారీగా పెరిగిన బంగారం ధరలకు ఈరోజు బ్రేక్ పడింది. వెండి ధరలు సైతం ఈరోజు స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, అమెరికా ఫెడ్ అంచనాలు, డాలర్ వంటి కీలక అంశాలు ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలో ఆగస్టు 23 వ తేదీన హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో ధరలు తెలుసుకుందాం. భారతీయులకు బంగారం అంటే చాలా ఇష్టం. ఏడాది పొడవునా కొనుగోలు చేస్తూనే ఉంటారు. అయితే, ఇటీవలి కాలంలో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో బంగారం, వెండి రేట్లు.. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో పసిడి రేట్లు 3 రోజుల తర్వాత శాంతించాయి. ఆగస్టు 23వ తేదీ ఆదివారం రోజున 24 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు రూ.1,63,090 వద్ద ట్రేడవుతోంది. ఇక 22 క్యారెట్ల ఆభరణాల బంగారం రేటు 10 గ్రాములకు రూ.1,49,500 వద్ద అమ్ముడవుతోంది. గత మూడు రోజుల్లో తులం బంగారం ధర దాదాపు రూ.8000 పెరగడం గమనార్హం. ఇక వెండి ధర విషయానికి వస్తే ఈరోజు ఎలాంటి మార్పు లేకుండా కిలోకు రూ.2,70,000 మార్క్ వద్ద అమ్ముడవుతోంది.

## హైదరాబాద్‌లో నాయర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో

# ఘనంగా ఓనం వేడుకలు






**హైదరాబాద్ బ్యూరో, ఆగష్టు 23 :**
హైదరాబాద్ నాయర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం (ఆగస్టు 23) బోయిన్ పల్లిలోని ఎంఎంఆర్ గార్డెన్స్‌లో ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కేరళ డీజీపీ ఎస్. శ్రీజిత్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేరళ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను ప్రత్యేకంగా రూపొందించారు. పూక్కళం, చెండమేళం, మహాబలి స్వాగతం, కేరళ సంప్రదాయ దుస్తుల్లో మహిళల తిరువాతిరకళి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీజిత్, ఐపీఎస్ ఆయన బృందం అందించిన 'సంగీత సదస్సు' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేడుకల్లో భాగంగా సంప్రదాయ ఓనం విందును ఏర్పాటు చేశారు. 24 రకాల రుచికరమైన వంటకాలతో పాటు ప్రథమన్ తదితర ప్రత్యేక వంటకాలను అతిథులకు అందించారు. హైదరాబాద్‌లోని మలయాళీ సమాజం పెద్ద సంఖ్యలో పాల్గొని ఓనం పండుగను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా జరుపుకుంది. దీనికి సుమారు 1,300 మందికి పైగా హాజరయ్యారని తెలిపారు. ఓనం పండుగ ద్వారా ఐక్యత, సోదరభావం, కేరళ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయర్ సర్వీస్ సొసైటీ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ నాయర్ కె. తెలిపారు.

# శ్రీలీలను వెంకీ కుడుముల పక్కన పెట్టారా?

తెలుగు నటి శ్రీలీల గత సంవత్సరం అంతా తెలుగు సినిమాలతో చాలా బిజీగా ఉండేది. ఆమె తేదీలు దొరకటమే కష్టంగా వుంది అని పరిశ్రమలో ఒక టాక్ కూడా నడిచింది. నటుడు నితిన్ అయితే ఆమె ఎప్పుడు షూటింగ్ వస్తుంది, ఎన్ని గంటలు షూటింగ్ చేస్తుంది, ఆ కేటాయించిన గంటల్లో ఆమెతో ఎటువంటి సన్నివేశాలు చెయ్యాలి అనేదే మాకు పెద్ద ఛాలెంజ్ అని తన 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' చిత్ర ప్రచార సభల్లో చెప్పారు కూడా. మరి అంత బిజీగా వున్న శ్రీలీలని దర్శకుడు వెంకీ కుడుములతో చెయ్యబోయే తదుపరి సినిమాలో కూడా ఎందుకు తీసుకున్నారు అంటే దర్శకుడు వెంకీ ఆమే కావాలి అన్నారని, చెప్పారు నితిన్. గత సంవత్సరం శ్రీలీల చేసిన సినిమాలు వరసగా 'స్కంద', 'భగవంత్ కేసరి', 'ఆదికేశవ; 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' అలాగే ఈ సినిమాలకి కొనసాగింపుగా ఈ సంవత్సరం సంక్రాంతికి 'గుంటూరు కారం' విడుదలైంది. రెండు రోజుల క్రితం నితిన్, వెంకీ కుడుములు సినిమా 'రాబిన్ హుడ్' సినిమా షూటింగ్ గురించి తాజా సమాచారం ఇస్తూ ఒక అధికారిక ప్రకటన వచ్చింది. ఏమైందో ఏమో కానీ అందులో శ్రీలీల పేరు లేకపోవటం ఆసక్తికరం. ఈ సినిమాలో మొదట రష్మిక మందన్న కథానాయిక అనుకున్నారు, కానీ ఆమె అప్పట్లో హిందీ సినిమాతో బిజీగా ఉండటం వలన ఆమెకి బదులు శ్రీలీలని తీసుకున్నారు. కానీ ఇప్పుడు పంపిన అధికారిక ప్రకటనలో తారాగణం అంటూ నితిన్, వెన్నెల కిశోర్, రాజేంద్ర ప్రసాద్ పేర్లు చెప్పారు కానీ శ్రీలీల పేరు అందులో లేదు. అంటే శ్రీలీల ఈ మూవీ నుండి తప్పుకున్నారా, లేక నితిన్ అప్పుడు అన్న మాటలకి దర్శకుడు వేరే కథానాయికని పెట్టుకోవాలని అనుకున్నారా అనే విషయం మీద పరిశ్రమలో చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా నితిన్ కి మంచి విజయాన్ని 'భీష్మ' సినిమాతో అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న'రాబిన్‌హుడ్' చిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్ లో నితిన్ అలరించనున్నారు అని ఆ అధికార ప్రకటనలో చెప్పారు. ఈ సినిమా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు. ఇది ఒక వినోదాత్మక యాక్షన్ అడ్వెంచర్ అని ఇందులో నితిన్ దొంగగా నటిస్తున్నారని చెప్పారు. ఆ ప్రకటన ప్రకారం దర్శకుడు ఇప్పుడు ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ప్రారంభించారు అని తెలిసింది. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యూనిక్ యాక్షన్ బ్లాక్‌ని ఇంట్రస్టింగ్‌గా డిజైన్ చేస్తున్నట్టుగా తెలిసింది.







## స్పిరిట్ కోసం భారీగా పారితోషికం డిమాండ్

### నటి దీపికా పడుకొణెపై ప్రణయ్ ఆరోపణలు

ప్రభాస్ హీరోగా సందీప్ వంగా దర్శకత్వంలో రానున్న చిత్రం 'స్పిరిట్' నుంచి దీపికా పడుకొణె వైదొలగడంపై అప్పట్లో తీవ్ర చర్చ జరిగింది. తాజాగా సందీప్ సోదరుడు ప్రణయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆమె ప్రాజెక్ట్‌ను నుంచి వెళ్లిపోవడానికి కారణాన్ని పంచుకోవడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దీపిక ఈ సినిమా నుంచి వైదొలగడానికి కారణాన్ని ప్రణయ్ వివరించారు. తన డేట్స్ సర్దుబాటు చేయడంతో పాటు దీపిక భారీ పారితోషికం అడిగారని చెప్పారు. అలాగే సినిమా లాభాల్లో 10 శాతం వాటా అడిగారని తెలిపారు. ఈ కామెంట్స్ ఒక్క రోజుల్లోనే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారాయి. తాజాగా దీనిపై ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేసి తన స్పందనను పరోక్షంగా తెలిపారు. 'ఒక మహిళ ఇలాంటి డిమాండ్‌లు చేస్తే సహించలేకపోతున్నారు. ఆమె నో చెప్పడం వల్ల ఈగో సమస్యలు వచ్చాయి. ఇది కేవలం పురుషాధిక్య అహంకార సమస్య మాత్రమే అని ఇన్‌స్టాలో ఒకరు పెట్టిన పోస్ట్‌కు దీపిక లైక్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' లో మొదట దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. అయితే ఆ తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి దిమ్రిని తీసుకున్నారు. ఆ సమయంలో దీపిక ఈ కథను లీక్ చేశారనే ఆరోపణలు కూడా వచ్చాయి.


## రాకా సినిమా కోసం ప్రత్యేక ప్రపంచం సృష్టి

### సినిమా షూటింగ్‌ను సందర్శించిన మంచు లక్ష్మి

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రాకా' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అట్లీ తన గత చిత్రాలకు భిన్నంగా ఈసారి సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌ను ఎంచుకోవడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటికే అల్లు అర్జున్ లుక్, అట్లీ మేకింగ్ స్టైల్ గురించి రకరకాల వార్తలు వైరల్ అవుతుండగా.. తాజాగా నటి మంచు లక్ష్మి చేసిన కామెంట్స్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ఇటీవల మంచు లక్ష్మి 'రాకా' షూటింగ్ జరుగుతున్న సెట్స్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. అక్కడ జరుగుతున్న చిత్రీకరణను చూసి తాను ఆశ్చర్యపోయానని ఆమె చెప్పుకొచ్చారు. ముఖ్యంగా సినిమా కోసం సృష్టించిన ప్రపంచం, భారీ సెట్స్, విజువల్ ఎలిమెంట్స్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటివరకు తాను చూడని ఒక కొత్త ప్రపంచాన్ని అక్కడ చూశానని మంచు లక్ష్మి పేర్కొన్నారు. సినిమాలో భాగంగా కనిపించే కొన్ని జీవులు, ప్రాణుల డిజైన్లు కూడా తనను ఆశ్చర్యానికి గురిచేశాయని ఆమె వెల్లడించారు. దీంతో 'రాకా' సాధారణ యాక్షన్ సినిమా కాదనే విషయం మరింత స్పష్టమవుతోందనే చర్చ మొదలైంది. 'రాకా'ను సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మి చేసిన వ్యాఖ్యలు సినిమాలోని ప్రపంచం ఎలా ఉండబోతుందనే ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కొత్త తరహా విజువల్స్, భారీ యాక్షన్ సీక్వెన్సులు, ఊహకు అందని క్రియేచర్స్‌తో దర్శకుడు అట్లీ ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో 'పుష్ప' సినిమాతో సొంతం చేసుకున్న క్రేజ్‌కు తగ్గట్టుగానే ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్కేల్‌లో రూపొందించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అల్లు అర్జున్, అట్లీ కలిసి ఎలాంటి విజువల్ వండర్‌ను సృష్టించబోతున్నారో తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మాత్రం మంచు లక్ష్మి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ 'రాకా'పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తున్నాయి.






## ఇరుముడి బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్

మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో మంచి జోష్‌లో దూసుకెళ్తుంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనతో భారీ వసూళ్ల దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'ఇరుముడి'కు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే పూర్తి నమ్మకంతో ముందుకు వెళ్లినట్లు సమాచారం. కథ, కాన్సెప్ట్‌పై నమ్మకం ఉన్నప్పటికీ.. ఓటీటీ రైట్స్ విషయంలో సినిమా స్టార్టింగ్‌లో మాత్రం అనుకున్న స్థాయిలో ఆసక్తి కనిపించలేదనే ప్రచారం జరిగింది. ముఖ్యంగా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ తొలుత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్‌పై పెద్దగా ఆసక్తి చూపలేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపించింది. అయినప్పటికీ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా.. కథ, రవితేజ పాత్ర, శివ నిర్వాణ టేకింగ్‌పై ఉన్న నమ్మకంతో ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. సినిమా ప్రమోషన్స్ మొదలైన తర్వాత పరిస్థితులు మారినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ముఖ్యంగా 'ఇరుముడి' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తర్వాత సినిమాపై ఒక్కసారిగా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, ఈ చిత్రంలో రవితేజను ఇంతకుముందెన్నడూ చూడని విధంగా కొత్త తరహా పాత్రలో చూపిస్తున్నారనే విషయం బయటకు రావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు ఈ మూవీపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ క్రేజ్‌ను గమనించిన నెట్‌ఫ్లిక్స్.. ఆ తర్వాత 'ఇరుముడి' డిజిటల్ రైట్స్ కొనుగోలుకు ఆసక్తి చూపినట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు మైత్రీ మూవీ మేకర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఓటీటీ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు ప్రస్తుతం సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

## వివాహబంధంతో ఒక్కటైన అర్జున్ రాంపాల్,గాబ్రియెల్లా

బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ మరోసారి పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. 'ధురంధర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో విలన్‌గా మరింత గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ రాంపాల్.. తన ప్రియురాలు, మోడల్, నటి గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌ను అధికారికంగా వివాహం చేసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సహజీవనం చేస్తున్న ఈ జంట తాజాగా తమ బంధానికి అధికారికంగా మూడుముళ్ల బంధంతో ముగింపు పలికింది. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్‌లు ఉత్తర గోవాలోని మపుసా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నట్లు సమాచారం. సాయంత్రం 4 గంటల సమయంలో ఈ జంట కార్యాలయానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. పెళ్లి సందర్భంగా ఇద్దరూ ఎలాంటి హంగూ ఆర్భాటాలకు వెళ్లకుండా చాలా సింపుల్‌గా సాధారణ దుస్తుల్లో కనిపించారు. రిజిస్టర్ మ్యారేజ్ సమయంలో కుటుంబ సభ్యులు, కొందరు స్నేహితులు, అత్యంత సన్నిహితులు మాత్రమే వారితో ఉన్నట్లు సమాచారం. గోవాలో అమల్లో ఉన్న యూనిఫామ్ సివిల్ కోడ్ నిబంధనల ప్రకారం వీరి వివాహం నమోదు చేసినట్లు మపుసా సబ్-రిజిస్ట్రార్ సూరజ్ వెర్నేకర్ వెల్లడించారు. అర్జున్ రాంపాల్, గాబ్రియెల్లా డెమెట్రియాడెస్ 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. చాలా కాలంగా కలిసి జీవిస్తున్న ఈ జంట తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను మాత్రం పెద్దగా బయటకు వెల్లడించలేదు. అయితే సోషల్ మీడియాలో అప్పుడప్పుడు కలిసి కనిపిస్తూ తమ అభిమానులకు తమ బంధాన్ని పరిచయం చేస్తూ వచ్చారు.

## 19 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్న తమన్నా

తన నటనతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నారు నటి తమన్నా. ఆమె సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 19 ఏళ్లు పూర్తయింది. దీంతో సినీ ప్రముఖులు, అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా నటి కాజల్ అగర్వాల్ శుభాకాంక్షలు చెబుతూ అభిమానులు ఎడిట్ చేసిన తమన్నా పోస్టర్లను షేర్ చేశారు. దీనికి తమన్నా రిప్లై ఇచ్చారు. 'థాంక్యూ కాజు. ఇన్ని సంవత్సరాల నుంచి నాకెంతో మద్దతుగా నిలిచావు. హద్దులు లేనిప్రేమను పంచావు. నీ లాంటి స్నేహితురాలు ఉండడం వల్లే నా కెరీర్ హాయిగా కొనసాగుతోంది. అభిమానుల అద్భుతమైన అంకితభావం, వాళ్ల ఉత్సాహం నాకు రెట్టింపు శక్తినిస్తాయి. మీ అందరికీ నచ్చే చిత్రాలను అందిస్తానని హామీ ఇస్తున్నా. రానున్న సంవత్సరాలు ప్రేమతో నిండిన లెక్కలేనన్ని జ్ఞాపకాలను అందిస్తాయని ఆశిస్తున్నా' అని రిప్లై ఇచ్చారు. తమన్నా 2005లో హిందీ సినిమా 'చాంద్ సా రోషన్ చెహ్రా'తో తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. అదే ఏడాది 'శ్రీ' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అగ్ర హీరోల సరసన నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు వెబ్ సిరీస్‌లలో నటిస్తున్నారు. ప్రస్తుతం నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. తెలుగులో 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'ఓదెల 2'లో తమన్నా ప్రధాన పాత్రధారిగా నటిస్తున్నారు. అశోక్‌తేజ దర్శకుడు. సంపత్ నంది టీమ్ వర్క్స్‌తో కలిసి మధు క్రియేషన్స్ పతాకంపై డి.మధు నిర్మిస్తున్నారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్.సింహ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com